క్వారీ గుంతలో ఈతకు వెళ్లి ముగ్గురు మృతి 6

# నిజం చెప్తాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు
• అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య



2

సూర్యాపేట | గురువారం | 18-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 144 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## రైతురుణమాఫీపై

# 20 ఏళ్లు చెప్పుకోవాలి



- రైతుల ఆత్మహత్య నివారణకే హామీల అమలు
- రాహుల్ హామీ ఇస్తే..అమలు అవుతుందన్నదే లక్ష్యం
- మోడీ లాగా హామీలను విస్మరించే ప్రసక్తి లేదు
- దేశమంతా చర్చించుకునేలా రుణమాఫీపై సంబరాలు
- వీడియో కాన్ఫరున్స్ ద్వారా పాల్గొంటానన్న సిఎం రేవంత్
- ప్రజాభవన్ సమావేశంలో సిఎం రేవంత్ ఉద్ఘాటన

హైదరాబాద్,జూలై17 ( ( నిజం చెపుతాం న్యూస్ )

: రైతు రుణమాఫీ అమలుకు సంబంధించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు కీలక సూచన చేశారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్ల గురించి ఇప్పటికీ చెప్పుకుంటూ ఉన్నామని గుర్తుచేశారు. రేపు రైతు రుణమాఫీ గురించి 20 సంవత్సరాలు చెప్పుకోవాలని ఆయన కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చెప్పడానికే రూ. 2 లక్షల రుణ మాఫీని అమలు చేస్తున్నామని వివరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు తాను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు వేదికలకు కనెక్ట్ అవుతానని చెప్పారు. రైతు వేదికలో రైతులంతా సమావేశం కావాలని, ఇది రాహుల్ గాంధీ చెప్పారని చెప్పండని కాంగ్రెస్ కేడర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్‌ను దేశం అనుసరించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని చెప్పారు. తన జీవితంలో ఇది ఎప్పటికీ గుర్తుండిపోయే రోజు అని అన్నారు. గురువారం సాయంత్రం 4గంటలకు రూ.లక్ష వరకు ఉన్న రైతురుణాలు మాఫీ చేస్తున్నామని ప్రకటించారు. రూ.7వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి వెళ్తాయని అన్నారు. నెలాఖరులోగా రూ.లక్షన్నర వరకు ఉన్న రైతు రుణాలు మాఫీ చేస్తామని వివరించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని తెలిపారు. టీపీసీసీ కార్యవర్గ సమావేశం బుధవారం ప్రజా భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, సీతక్క తదితరులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, రాం చంద్రు నాయక్ పాల్గొన్నారు. ప్రభుత్వం రేపు(గురువారం) రుణమాఫీ చేయనున్న నేపథ్యంలో పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు.

➤ మిగతా 2వ పేజిలో..



## ఢిల్లీలో ముగిసిన చంద్రబాబు పర్యటన

**అమిత్‌షాతో మాత్రమే చర్చలు**

న్యూఢిల్లీ,జూలై17( ( ( నిజం చెపుతాం న్యూస్ )

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ఢిల్లీ పర్యటన ముగిసింది. మంగళవారం సాయంత్రం ఆయన ఢిల్లీకి వెళ్లారు. రాత్రి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. ఉదయం సీఎం అధికారిక నివాసం(1, జన్‌పథ్)లో పూజలు నిర్వహించారు. అనంతరం విజయవాడకు చంద్రబాబు తిరుగు ప్రయాణమయ్యారు. ఏపీ ఆర్థిక పరిస్థితి గురించి అమిత్ షాకు చంద్రబాబు వివరించారు. గత ఐదేళ్లలో రాష్ట్రం ఆర్థిక విధ్వంసానికి గురైందని వెల్లడించారు. అస్తవ్యస్థ నిర్వహణ, అవినీతి కారణంగా ఏపీ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పిందని చంద్రబాబు తెలిపారు. 2019-24 ఆర్థిక సంవత్సరాల మధ్య మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అదుపు తప్పి, అస్థిరమైన అప్పులను వివరిస్తూ విడుదల చేసిన నాలుగు శ్వేతపత్రాలను అమిత్ షాకు వివరించానని చంద్రబాబు తెలిపారు. ప్రజలు ఏపీలో ఎన్డీఏకు అనుకూలంగా తీర్పునిచ్చారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెడతాయని చంద్రబాబు ట్వీట్ చేశారు. పర్యటనలో సీఎంతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, కేంద్ర మంత్రులు కే. రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేశినేని చిన్ని తదితరులు ఉన్నారు. కాగా..

➤ మిగతా 2వ పేజిలో..

## చురుకుగా మహా గణపతి పనులు

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

హైదరాబాద్,జూలై17(( నిజం చెపుతాం న్యూస్ )

ఖైరతాబాద్ మహా గణపతి పనులు చురుకుగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే దానం నాగేందర్ తెలిపారు. ఈ ఏడాది గణేశ్ నవరాత్రులను వైభవంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ రోజు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మహా గణపతి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితికి స్థానిక ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారని తెలిపారు. ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. రెండు కమిటీ ఆలోచనలను పరిగణలోకి తీసుకున్నామన్నారు. అందరూ

➤ మిగతా 2వ పేజిలో..

## వైసీపీ అరాచక పాలన కారణంగా దివాళా

- అన్ని రంగాల్లో వెనకబడి పోయిన రాష్ట్రం
- సంపద సృష్టికి సిఎం చంద్రబాబు కృషి
- రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు
- ఢిల్లీలో బిజీగా ఉన్న మంత్రి సత్యకుమార్



➤ మిగతా 2వ పేజిలో..

## వేగంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు

- రూట్ మ్యాప్ తయారు చేశామన్న ఉత్తమ్
- నీటిపారుదల అధికారులతో సుదీర్ఘ సమీక్ష



హైదరాబాద్,జూలై17(( నిజం చెపుతాం న్యూస్ )

రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటిపారుదల శాఖ రూట్ మ్యాప్ తయారు చేశామని ఆ శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు, రంగారెడ్డితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పురోగతితోపాటు నిర్మించాల్సిన ప్రాజెక్టులపై జలసౌధలో నీటిపారుదల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. నీటి పారుదల శాఖా కార్యదర్శి రాహుల్ బొజ్జతోపాటు పలువురు అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. కృష్ణా బేసిన్ పరిధిలోని

➤ మిగతా 2వ పేజిలో..



## పార్టీ మారిన వారిని మాజీలు చేసే వరకు నిద్రపోము

- అవసరమైతే సుప్రీం కోర్టుకు వెళ్లి కొట్లాడుతాం
- రాజశేఖర్ రెడ్డి కూడా టిఆర్ఎస్ ఖాళీ అన్నాడు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు


సంగారెడ్డి,జూలై17(( నిజం చెపుతాం న్యూస్ )

పార్టీ మారిన ఎమ్మెల్యేలను మాజీలు చేసే వరకు నిద్రపోమని బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టుకు వెళతామన్నారు . వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో

➤ మిగతా 2వ పేజిలో..

## ఆల్మట్టి గేట్లు ఎత్తివేత

**కేరళను వదలని వర్షాలు**



బెంగళూరు,జూలై17( నిజం చెపుతాం న్యూస్ )

: కృష్ణానది పరివాహకగా ఎగువన మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో కృష్ణానదికి వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి డ్యామ్ నిండుకుండలా తలపిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 129టిఎంసీలు కాగా.. ఇప్పటికే 100 టీఎంసీలకు చేరుకుంది. రాగల నాలుగు రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించడంతో అధికారులు ఆల్మట్టి డ్యామ్ గేట్లు ఎత్తారు. దీంతో కృష్ణమ్మ తెలుగు రాష్ట్రాల వైపు పరుగులు పెడుతోంది. దిగువన ఉన్న నారాయణపూర్ జలాశయంలోకి భారీగా వరద చేరుకుంటోంది. నారాయణపూర్ ప్రాజెక్టులో కూడా 37టీఎంసీల పూర్తి స్థాయి నిలువ సామర్దానికిగాను 28టిఎంసీల నీరు నిలువ ఉంది.దీంతో ఈరోజుతో నారాయణపూర్ డ్యామ్ గరిష్ఠ స్థాయికి చేరుకోనుంది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి దిగువన జూరాలకు నీటిని విడుదల చేయనున్నారు. మరో రెండు రోజుల్లో జూరాల కూడా నిండనుంది. ఆ తర్వాత శ్రీశైలం డ్యామ్‌కు నీటిని వదలనున్నారు. మరోవైపు కేరళలో భారీ వర్షాలు కురుస్తుండటంతో భారత వాతావరణ శాఖ

➤ మిగతా 2వ పేజిలో..

## రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

- ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి
- ఇచ్చిన హామీ మేరకు ఆగస్ట్ 15 లోగా రుణమాఫీ ప్రక్రియ పూర్తి
- 7లక్షల కోట్ల అప్పునెత్తిన పెట్టినా...హామీల అమలుకు కృషి
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

➤ మిగతా 2వ పేజిలో..

# పార్టీ మారిన వారిని మాజీలు చేసే వవరకు నిద్రపోము

➢ మొదటి పేజీ తరువాయి

కూడా మా ఎమ్మెల్యేలను గుంజుకున్నడు.. పార్టీ పని అయిపోయింది అన్నరు..అన్నవాళ్లే కాలగర్భంలో కలిసిపోయారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీలో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఏం తక్కువ చేసినం.. ఎందుకు కాంగ్రెస్ లోకి పోయిండు అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటే కష్టాలు వస్తాయని.. భయపడి పార్టీ మారాడు అని అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గానికి ఏది అడిగితే అది మంజూరు చేశామన్నారు. నిధుల వరద పారించామన్నారు. మహిపాల్ రెడ్డి పార్టీ మారినా బీఆర్ ఎస్ కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు. నియోజకవర్గానికి నేను అండగా ఉంటానన్నారు హరీష్ రావు. ఎమ్మెల్యే పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్నారు... ఇప్పుడు మాతర్ం ఆయనే ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యేలకు కండువాలు కప్పుతున్నారని విమర్శించారు. రుణమాఫీ పై జీవోను వెంటనే మార్చాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాటల్లోనే పాస్ బుక్ ప్రకారం అని అంటున్నారు. కానీ జీవోల్లో మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధన అంటున్నారు. రుణమాఫీలో పీఎం కిసాన్, రేషన్ కార్డు నిబంధనతో ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో కేసీఆర్ అందరికి రుణమాఫీ చేశారని .. ఇప్పుడు కూడా మునపటి పద్దతిలోనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల్లో ఒక్కటి అమలు చేయలేదని హరీష్ రావు ఆరోపించారు. ఏడు నెలలుగా కళ్యాణ లక్ష్మీ చెక్కులు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉచిత బస్సు తప్పా అన్ని తుస్సే అని అన్నారు. హామీలపై త్వరలోనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడతారని అన్నారు. ప్రభుత్వం తప్పులపై పోరాటం చేస్తామన్నారు..

# వైసీపీ అరాచక పాలన కారణంగా దివాళా

- **అన్ని రంగాల్లో వెనకబడి పోయిన రాష్ట్రం**
- **సంపద సృష్టికి సిఎం చంద్రబాబు కృషి**
- **రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు**
- **ఢిల్లీలో బిజీగా ఉన్న మంత్రి సత్యకుమార్**

న్యూఢిల్లీ,జూలై17(( నిజం చెపుతాం న్యూస్ )

వైసీపీ అరాచక పాలన కారణంగా రాష్ట్రం అన్ని రకాలుగా వెనుకబడిందని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. తాము సంపద సృష్టిస్తున్నామని.. అందుకే అమరావతి చుట్టూ రహదారుల నిర్మాణం వేగంగా చేపట్టామని వివరించారు. సంపద సృష్టికి కొంత సమయం పడుతుందన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం, రాజకీయ వివక్ష లేకుండా ప్రభుత్వ ఫలాలు అందరికీ అందడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. వైకాపా నేతలు అధికారం కోల్పోయి 2 నెలలు కూడా కాకముందే మైండ్ గేమ్ ఆడుతూ రాజకీయ విమర్శలు చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రజాతీర్పుపై ఆత్మవిమర్శ చేసుకోకుండా వ్యవహరిస్తున్నారు. జీతాలు ఇవ్వాలి కాబట్టే కొంత అప్పులు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంత్రి సత్యకుమార్ బిజీ బిజీగా ఉన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ ను సత్యకుమార్ బుధవారం కలిశారు. ఏపీలో రాజకీయ పరిస్థితుల గురించి జేపీ నడ్డాతో చర్చించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత గురించి చర్చించామని అన్నారు. సంస్థాగతంగా పార్టీ విస్తరించేందుకు ప్రయత్నాలు చేయాలని చూస్తున్నామని వివరించారు. జాతీయస్థాయిలో అధ్యక్ష మార్పులుంటాయని చెప్పారు. ఏపీలో మార్పులు ఉంటాయా లేదా అన్నది తాను చెప్పలేనని అన్నారు. రాష్ట్రంలో పరిస్థితులను వివరించి, ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించానని అన్నారు. అలాగే గత ప్రభుత్వం ఐదేళు ్లగా రాష్ట్రంలో ఆరోగ్య విభాగాన్ని భ్రష్టుపట్టించిన విధానాన్ని కూడా వివరించానని చెప్పారు. 11 టీచింగ్ మెడికల్ కాలేజీలు ఉంటే, 6 కాలేజీల్లో మాత్రమే కేటలాగ్స్ ఉన్నాయన్నారు. మిగతా 5 కాలేజీలకు కేటలాగ్స్ మంజూరు చేయాలని కోరానని అన్నారు. కేన్సర్‌కి సంబంధించి మరికొన్ని కేంద్రాలు మంజూరు చేయాలని కోరానని తెలిపారు. ఔంఉఒ నుంచి నిధులు మంజూరు చేసే ప్రొవిజన్ లేదన్నారు. అయితే రూ. 300 కోట్లు మంజూరు చేయాలని కోరానని అన్నారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లను పాత జిల్లాల లెక్కన మంజూరు చేశారని తెలిపారు. కొత్తగా జిల్లాలు ఏర్పడ్డ నేపథ్యంలో ఆ ప్రకారం మంజూరు చేయాలి. గ్రామీణ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి సహకారం అందించాలి. ఆరోగ్య మందిర్లలో సిబ్బందికి జీతాలు చెల్లించడం కోసం రూ. 1,000 కోట్లు అందించాలి. అరాచక పాలన కారణంగా ఏపీ అన్ని రకాలుగా వెనుకబడింది. రాష్ట్రంలో గత 45 రోజులుగా అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రికి వివరించా. ఉచిత ఇసుక, సామాజిక భద్రత స్కీమ్స్ తదితర పథకాల గురించి చెప్పాను. సీఎం చంద్రబాబు ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ రాష్ట్రానికి ఏదో ఒకటి సాధించుకుని వెళ్తున్నారు. అమరావతి రింగ్ రోడ్డు ప్రాజెక్టు సామాన్య విషయం కాదు. భారత్ పెట్రో రిఫైనరీ, విశాఖ మెట్రో రైల్ ఇలా చాలా విభజన హామీలను సాధించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం అమరావతిని స్మశానం చేయడం కోసం పనిచేసింది. రింగ్ రోడ్ వచ్చి ఉంటే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయేవి. విశాఖపట్నం మెట్రో విషయంలో డీపీఆర్ రివైజ్ చేసి పంపించమంటే ఇంతవరకు గత ప్రభుత్వం ఇవ్వలేదు. విశాఖను పాలనా రాజధాని అన్నారు తప్ప చిత్తశుద్ధి ప్రదర్శించలేదు.

# వేగంగా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు

➢ మొదటి పేజీ తరువాయి

పాలమూరు–, రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్, ఆర్ బి ఎల్ ఐ యస్, జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్ ఐ యస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి, నె÷–టటెంపాడు, భీమా, కల్వకుర్తి ఎల్ ఐ సి పాజెక్టులు. గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్, పాలెం వాగు, మత్తడి వాగు, యస్.ఆర్ యస్.పి ఫేస్2, చనాకా కోరాట, లోయర్ పెన్ గంగా, దేవాదుల, మోదీ కుంటవాగు, యస్.వై.పి, జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై సమగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీపాద ఎల్లంపల్లి, జే సి ఆర్ డి ఎల్ యస్ తదితరాలు పూర్తి చేసేందుకు రూ. 8వేల కోట్ల పై చిలుకు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు. అయితే అదే సమయంలో 2025 డిసెంబర్ నెలాఖరికి పూర్తి చేయాలన్న నిర్దేశిత లక్ష్యంతో ప్రణాళికలు రూపొందించుకున్న తాము నీటి పారుదల శాఖకు అదనంగా మరో 11 వేల కోట్ల బ్జడెట్ ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్థిక శాఖాకు పంపాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో రూ.28,000 కోట్లు నీటి పారుదల శాఖాకు కేటాయించగా అందులో గత ప్రభుత్వం ప్రాజెక్ట్ ల నిర్మాణాల పేరుతో చేసిన అప్పులకు కడుతున్న వడ్డియే రూ.18,000 కోట్లు అని మరో రెండు వేల కోట్లు జీత భత్యాలకే ఖర్చు అవుతున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. అందుకే అదనపు బడ్జెట్ ను సమీకరించుకుని సకాలంలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఆరు లక్షల పై చిలుకు ఎకరాలు సేద్యంలోకి తేవాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. అందులో భాగంగా ప్రాధాన్యత క్రమంలో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను ఏ,బి,సి కేటగిరీలుగా విభజించామన్నారు. ఇప్పటికే పూర్తి కావొచ్చిన వాటిని ఏ కేటగిరీలో, ఆ తరువాత బి, ఆ తరువాత సి లుగా విభజించడం జరిగిందన్నారు.ఏ కేటగిరీలో 240.66 కోట్లతో 47,882 ఏకరాల ఆయకట్టును సేద్యం లోకి తీసుకొస్తున్నట్లు ఆయన ప్రకటించారు. అదే విదంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులుగా నిర్మితమౌతున్న ప్రాజెక్టులకు సుమారు 7,500 కోట్ల పై చిలుకు అంచనా వ్యయంతో 5,84,770 ఎకరాల ఆయకట్టు భూమిని సేద్యం లోకి తీసుక రానున్నట్లు ఆయన చెప్పారు. అదే విదంగా నిర్మల్ జిల్లా సదర మాట్ ప్రాజెక్టు ను ఈ నేల చివరి నాటికి,ఖమ్మం జిల్లాలో సీతారాం ప్రాజెక్ట్ ను ఆగస్టు 15 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# రేషన్ కార్డులు లేని ఆరు లక్షల కుటుంబాలకూ మాఫీ

హైదరాబాద్,జూలై17( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో రైతు రుణ మాఫీపై హాట్ హాట్ గా చర్చ జరుగుతున్న వేళ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. రేషన్ కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు రుణమాఫీ అందిస్తామని ప్రకటించారు. ఆగస్టు దాటకుండానే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెప్పారు. రుణమాఫీ కార్యక్రమం అమలు చేసేందుకు నిద్రలేని రాత్రులు గడిపామని గుర్తుచేశారు. రూపాయి రూపాయి పోగుచేసి ఈ కార్యక్రమం చేపట్టామని, అన్ని కుటుంబాలకు రుణమాఫీ చేస్తామని భట్టి స్పష్టం చేశారు. ఎవరిని వదలం అని రైతులకు డిప్యూటీ సీఎం భట్టి భరోసా కల్పించారు. ప్రజాభవన్ లో కాంగ్రెస్ కీలక నాయకులు సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రతి పోలింగ్ బూత్, ప్రతి ఓటర్ దగ్గరకు తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తల ఎత్తుకొని ఎక్కడ తగ్గకుండా ప్రచారం చేయాలని సూచించారు. మిగులు బడ్జెట్‌తో అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీని 25,000 చొప్పున నాలుగు దఫాలుగా పూర్తి చేసిందని గుర్తుచేశారు. ఏడు లక్షల కోట్ల అప్పులతో అధికారం



చేపట్టిన కాంగ్రెస్ రెండు లక్షల రుణమాఫీనీ నెలల వ్యవధిలోనే అమలు చేస్తుందని భట్టి చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అధికారం లోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఐదు హామీలు అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. అయితే అనుకున్నంతగా

ఈ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రచారం జరగడం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టులోపు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటిస్తే అంతా ఆశ్చర్యపోయారని, సీఎం సవాల్ ఓట్ల కోసమే.. ఎన్నికల సవాల్ అనుకున్నారని చెప్పారు. కానీ.. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ రూపాయి రూపాయి పోగుచేసి రుణమాఫీని అమలు చేయబోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడే కార్యక్రమం రుణమాఫీ అని, చెప్పిన మాట ప్రకారం చేస్తున్నామని ప్రతి గ్రామానికి కాంగ్రెస్ నాయకులు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరించి రైతులు ప్రజల హృదయాలు గెలవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు, నేతలకు భట్టి సూచించారు. ఆగస్టు నెల దాటకుండానే రూ. 2లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీ హామీ అమలు కోసం నిద్రలేని రాత్రులు గడిపామని, రూపాయి.. రూపాయి పొగుచేసి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు లేని ఆరు లక్షల మంది రైతు కుటుంబాలకు కూడా రుణమాఫీ అందిస్తామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అధికారంలోకి వచ్చిన కొద్దికాలంలోనే హామీలు అమలు చేస్తున్నాం. కానీ, అనుకున్నంత ప్రచారం క్షేత్రస్థాయిలో జరగట్లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని వివరిస్తూ రైతులు, ప్రజల హృదయాలు గెలవాలి అని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్ఎంపీపీ ఎంపీలు పాలాభిషేకం

సూర్యాపేట్ జూలై 17 నిజం చెపుతా%శీ% న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించటం హర్షనీయమని ఆర్ఎంపి.పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల. లక్ష్మీ నరసయ్య అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేయాలని కోరారు మార్కుల ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు. పీఎంపీలు. ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను ఆదుకోవాలని అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి. పి.ఎం.పి .సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్.గౌరవ అధ్యక్షులు ఎస్.కె రహమతుల్లా. వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే గౌడ్. ఆర్గనైజింగ్ సెక్రటరీ జెర్రిపోతుల లక్ష్మణ్ గౌడ్. మీడియా కోఆర్డినేటర్ గోకంటి రాజబాబు రెడ్డి. సూర్యాపేట జోనల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న. తుంగతుర్తి జోనల్ అధ్యక్షుడు ఎస్కె నాగుల్ మీరా. కోదాడ డివిజన్ నాగరాజు. వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతురుణమాఫీపై 20 ఏళ్లు చెప్పకోవాలి

➢ మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చించారు. పీసీసీ చీఫ్ రేవంత్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మీడియాకి పలు కీలక విషయాలు వెల్లడించారు.ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పామని చెప్పిన దాని కంటే ముందే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ చేస్తామని చెబితే ఇది అసాధ్యమని చాలామంది అన్నారని చెప్పారు. చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమని నిరూపించామని అన్నారు. నేటి సాయంత్రం రైతుల ఖాతాలో డబ్బులు పడతాయని తెలిపారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షను ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పితే చట్టమేనని ఉద్ఘాటించారు. సోనియా గాంధీ కుటుంబం గౌరవం కాపాడాలని అన్నారు. దేశానికి ఆదర్శ పాలన మనం ఎందుకు చేయకూడదని చెప్పారు. ఆగస్టు 15వ తేదీ లోపల మరో లక్ష వేస్తామని ప్రకటించారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని వివరించారు. రైతులకు రుణమాఫీ చేయడం తన జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. రేపటి రాజకీయ భవిష్యత్తు రుణమాఫీతో ముడిపడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పాస్ పుస్తకం ఉన్న అందరికీ రైతు రుణ మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. మాల్యా, నీరవ్ మోదీ లాంటి వారు వేల కోట్ల అప్పుల ఉన్న ఏం చేయలేరని రైతులను మాత్రమే ఇబ్బందులు పెడతారని అన్నారు. రుణమాఫీపై గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రచారం చేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ఓట్లు అడగడానికి గ్రామాలకు వెళ్లామని. ఇప్పుడు రుణ మాఫీ చేశామని గ్రామాల్లో చెప్పాలని అన్నారు. రుణమాఫీపై జాతీయ స్థాయిలో ప్రచారం చేయాలని అన్నారు. పార్లమెంటు సభ్యులు రుణమాఫీపై నేషనల్ మీడియాలో చెప్పాలన్నారు. భారత దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని ఉద్ఘటించారు. రుణమాఫీ ప్రధానమంత్రి నరేంద్రమోదీ హామీ కాదని, ఇది రాహుల్ గాంధీ హామీ అని వివరించారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్యం శ్రీ ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికే చెప్పుకుంటున్నామని తెలిపారు. రేపు రైతు బంధు గురించి 20 సంవత్సరాలు చెప్పు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## చురుకుగా మహా గణపతి పనులు

➢ మొదటి పేజీ తరువాయి

ఉత్సవ కమిటీ సభ్యులేనని దానం నాగేందర్ అన్నారు. కులమతాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. రాబోయే రోజుల్లో గిన్నిస్ రికార్డ్స్‌లోకి ఎక్కబోతున్నామని.. దీనిని బాధ్యతగా భావించి ఉత్సవాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. మా మధ్య ఎలాంటి బేధాభిప్రాయాలు లేవని తెలిపారు. అడ్‌హాక్ పేరుతో ఖైరతాబాద్ గణెశిష్ కొత్త ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. డొనేషన్స్ నుంచి వచ్చే డబ్బును రోజూ డిస్‌ప్లే చేస్తామన్నారు. విద్యా, ఆర్థిక స్థోమత లేని వారికీ సహాయం అందిస్తామన్నారు. మల్టి పర్పస్ కమ్యూనిటి హాల్ కట్టబోతున్నా మని దానం నాగేందర్ వెల్లడించారు. ఇక్కడ ఖైరతాబాద్ వాసులు నామినల్ ఫీ కట్టి హాల్‌ను వినియోగించు కునేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. అడహక్ కమిటీకి తాను అధ్యక్షుడిగానూ.. రాజ్ కుమార్ చైర్మన్ గానూ ఉంటారని తెలిపారు. అడ్ హాక్ ఉత్సవ్ కమిటీలో 100 మంది సభ్యులు ఉంటారని తెలిపారు. కమిటీ సభ్యులకు ఐడి కార్డు ఉంటుందని వెల్లడించారు. ఉత్సవ కమిటీ సభ్యులంతా సమానమేనన్నారు. ఖైరతాబాద్ గణెశిష్ ఉత్సవ్ కమిటీ , శ్రీ గణెశిష్ ఉత్సవ్ కమిటీ మధ్య విభేదాల నేపథ్యంలో అడ్ హాక్ పేరుతో కొత్త కమిటీ ఏర్పాటు చేశామని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఇక ఖైరతాబాద్ గణెశిషుని వద్ద ప్రతి రోజూ ప్రసాదాలు పంపిణీ చేస్తామన్నారు. పోలీసులు, మీడియా వలంటీర్స్‌కు భోజనాలను ఏర్పాటు చేస్తామన్నారు. బోనాల ఫెస్టివల్ తర్వాత ధూప దీపాలకు నోచుకోని అన్ని టెంపుల్స్‌కి కమిటీలు ఏర్పాటు చేయబోతున్నామని దానం నాగేందర్ వెల్లడించారు.

## ఢిల్లీలో ముగిసిన చంద్రబాబు పర్యటన

➢ మొదటి పేజీ తరువాయి

జన్‌పథ్ నివాసంలో చంద్రబాబును బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కలిశారు. అనంతరం చంద్రబాబు తన పర్యటన ముగించుకుని విజయవాడకు బయలుదేరారు. అయితే చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం కలుస్తారంటూ వార్తలు వచ్చాయి. నిర్మలతో భేటీ ఏమీ లేదని అధికారులు వెల్లడించారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన కేవలం కొన్ని గంటలు మాత్రమే సాగింది.

## ఆల్మట్టి గేట్లు ఎత్తివేత

➢ మొదటి పేజీ తరువాయి

బుధవారం రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడటం, ఆస్తి నష్టం, రోడ్లపై నీరు నిలిచిపోవడం, అనేక ఎకరాల్లో వ్యవసాయ భూములు ముంపునకు గురయ్యాయి. కేంద్ర జల సంఘం (అచిఅ) దక్షిణాది రాష్ట్రంలోని వివిధ నదుల మట్టాలు ప్రమాదకరమైన స్థాయికి చేరాయని హెచ్చరిక జారీ చేసింది. కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, మలప్పురం, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్ , కాసర్‌గోడ్ జిల్లాల్లో ఐఎండి ఆరెంజ్ అలర్ట్‌లు ప్రకటించింది. రాష్ట్రంలోని మిగిలిన ఆరు జిల్లాల్లో కూడా ఎల్లో అలర్ట్ ప్రకటించింది.


## తెలుగులో రుణమాఫీ మార్గదర్శకాలు

- **అభినందించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య**

హైదరాబాద్,జూలై17(( నిజం చెపుతాం న్యూస్ )

రుణమాఫీ మార్గదర్శకాలకు సంబంధించిన జీవోను తెలంగాణ ప్రభుత్వం తెలుగులో ఇవ్వడం అభినందనీయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ సెక్రటరీ రఘునందన్ రావు, రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు తొలిసారి తెలుగులో జారీ చేయడం చాలా సంతోషకరం. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉత్తర్వులు సహా పరిపాలనకు సంబంధించిన అంశాలు తెలుగులో జారీ చేయాలని నేను ఎప్పటినుంచో సూచిస్తున్నా. ప్రజల కోసమే పరిపాలన అయినప్పుడు వారికి సులువుగా అర్థమయ్యే భాషలోనే ప్రభుత్వ ఉత్తర్వులు, పరిపాలనకు సంబంధించిన ఇతర సమాచారం ఉండాలి. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇకనుంచి అన్ని ఉత్తర్వులను, సమాచారాన్ని పూర్తిగా తెలుగులోనే అందించాలని ఆకాంక్షిస్తున్నా' అని వెంకయ్య నాయుడు పోస్ట్?చేశారు. తొలిసారి తెలుగులో జీవో ఇవ్వడం తెలుగువాళ్లందరికీ ఆనందకరమని ప్రముఖ కవి –ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. 'తెలుగు కవులు, రచయితలు, భాషాభిమానులు ఎప్పటి నుంచో కోరుకుంటున్న 'తెలుగు జీవో' ఇప్పుడు వచ్చింది ఇప్పటికి ఇది ఒక చరిత్ర. తెలంగాణ ప్రభుత్వ భాషాభిమనం లోకానికి ప్రకటితమైందని అన్నారు.

## నా నియోజకవర్గ ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు..బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి జులై 17(నిజం చెపుతాం).

ఈరోజు తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలని మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ ఆర్.. శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## ఆర్.ఎం.పి పిఎంపిల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



మిర్యాలగూడ ప్రతినిధి జులై 17(నిజం చెపుతాం). తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ,, శ్రీ రేవంత్ రెడ్డి లి .. లిఆర్ఎంపి మరియు పి.ఎం.పి లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇస్తామని ప్రకటించడంతో ఈరోజు మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి లి సమక్షంలో మిర్యాలగూడ నియోజకవర్గ లిఆర్.ఎం.పి మరియు పి.ఎం.పి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి లిగౌ,, శ్రీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు... అనంతరం ఆర్.ఎం.పి మరియు పి ఎం పి ల సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే– బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆర్.ఎం.పి మరియు పి ఎం పి ల సేవలను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషంగా ఉంది.. అలాగే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే వైద్యులకు ప్రత్యేక పారితోషికం ఇవ్వాలని... అలాగే ఆర్.ఎం.పి మరియు పి ఎం పి ల సమస్యలు ఏమి ఉన్నా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అని అన్నారు... ఈ కార్యక్రమంలో సుశృత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు ఆర్.ఎం.పి లు మరియు పి.ఎం.పి లు పాల్గొన్నారు..

## పేదలు కట్టుకున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలి కనీస వసతులు కల్పించాలి -సిపిఐ



మిర్యాలగూడ ప్రతినిధి జూలై 17(నిజం చెపుతాం). మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డ లో సిపిఐ పార్టీ నిర్మాణ శాఖ సమావేశం ఎర్ర బోతు పద్మ గారి అధ్యక్షతన జరిగినది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంతు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ.గత 40 సంవత్సరాల క్రితం సీలింగ్ భూములను దొరవారు పేద ప్రజలకు కొన్ని డబ్బులు తీసుకుని ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగినది ఆనాటి నుండి ఇంటి నిర్మాణాలు చేసుకొని రోజువారి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు ఇప్పటివరకు వారికి ఇండ్ల పట్టాలు గాని కొన్నిళ్లకు కరెంటు మీటర్లు ఇంటి నెంబర్లు ఇవ్వకపోవడం వలన ఇంటి నిర్మాణం చేసుకున్నటువంటి వ్యక్తు లు భయభ్రాంతులకు గురవుతున్నారు వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీ పాలకవర్గం స్పందించి బె షరతుగా వారందరికీ ఇంటి నెంబర్ అలటు చేసి ఇంటి స్థలాల పట్టాలు ఇవ్వాలని వారన్నారు అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ లోప బూస్ట్ గా ఉన్నది కాబట్టి అన్ని రోడ్లకు లింకులు కలిసే విధానం గా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారన్నారు ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఇవ్వాలని కొన్ని ఏరియాలలో విద్యుత్ స్తంభాలు ఉన్న మాట వాస్తవమేనని వాటికి లైట్లు మాత్రం వెలగట్లేదని వారన్నారు వెంటనే అధికారులు స్పందించి ఈ సమస్యలన్నిటినీ పరిష్కారం చేయాలని లేనిపక్షంలో ప్రజలను కలుపుకొని ప్రజా పోరాటాలు చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఎస్కే షమీం గుమ్మకొండ అంజమ్మ జయమ్మ పాండు ముత్తు. లింగం పొదిల రామయ్య మలయ రాజు రామావత్ అనిత మణెమ్మ కలమ్మ తదితరులు పాల్గొన్నారు

## డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ తల్లిదండ్రుల రెండో వర్ధంతి సభలో పాల్గొన్న బి ఎల్ ఆర్



మిర్యాలగూడ టౌన్ జూలై 17(నిజం చెపుతాం). ఈరోజు డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ లి తల్లి తండ్రులు లిశ్రీ ,, శే ,, కేతావత్ వీర్యా నాయక్ గారు మరియు శ్రీ ,,శే ,, కేతావత్ హాషా నాయక్ గార్ల రెండవ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాలకు మిర్యాలగూడ శాసనసభ్యులు లిగౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సంస్థాన్ నారాయణపురం జూలై 17 (నిజంచెపుతాం):

సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయించారు.చెక్కులు అందుకున్న వారు నందిని భర్త జోజిబాబు 36000/-,శంకరమ్మ భర్త శంకరయ్య, 15000/- రూపాయల చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రములో గజం సత్యనారాయణ,పిట్ట కృష్ణ, గంజి కృష్ణయ్య,దేప ప్రవీణ్ రెడ్డి,పెంబల్ల కృష్ణ, జెల్లమార్కండేయ,దేప ప్రతాపరెడ్డి,గంజి వెంకటేశం, కానుగుల యాదయ్య, జోక్ స్వామి,డాక్టర్ గంజి వెంకటేశ్వర్లు,గోలి సాంబయ్య, కోడి యాదగిరి, బాతరాజు లక్ష్మణ్,కుక్కల గోపాల్,కర్నాటి ఉమామహేష్,తదితరులు పాల్గొన్నారు.

## శివాలయములో తొలి ఏకాదశి వేడుకలు



మునుగోడు జూలై 17 : (నిజం చెబుతాం): తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మునుగోడు మండల వ్యాప్తంగా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..మునుగోడు మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం,శ్రీ శ్రీ శ్రీ ప్రాచీన శివరామలయములో ఉదయం వేకువ జాము నుండే స్వామి వార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం పూజా కార్యక్రమములో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు స్వీకరించారు..ఈ కార్యక్రమములో ఆలయ ప్రచార కార్యదర్శి పెరుమాల్ల ప్రమోద్ కుమార్, మొఘుధాల నర్సింహ,తంగెళ్ళ భిక్షం,కొండోజు వెంకటాచారి,,ఆలయ ప్రధాన అర్చకులు కోండోజు నవీన్ కుమారాచార్యులు శిష్య బృందం శ్రీరామోజు మహేశ్వరాచార్యులు,,బొల్లోజు శ్రీకాంతాచార్యులు,మహేందర్ చారి ,మహిళలు భక్తులు పాల్గొన్నారు..

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలి



వలిగొండ జూలై 17 (నిజం చెపుతాం)

ఈనెల 24 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై ప్రకటన చేయాలని సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు సంగిశెట్టి క్రిస్టఫర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే 24 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసి మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు. గుర్తింపు ప్రక్రియ ఇప్పటికే ఆలస్యమైందని వెంటనే గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేసి తెలంగాణ సాధకులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని ఆయన అన్నారు. మంత్రులు ప్రకటిస్తున్నట్లుగా అమరుల కుటుంబాలతో ఉద్యమ సాధకులకు కూడా 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం



మునుగోడు జులై 17 (నిజం చెబుతాం): మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలో అమ్మ మాట- అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి టీచర్లు ర్యాలీ నిర్వహించారు రెండు న్నర సంవత్సరాల నుంచి 5 ఏళ్లలోపు పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తెలిపారు సృజనాత్మకత కార్యక్రమాలు పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లలు మానసికంగా ఎదిగేందుకు అంగన్వాడి కేంద్రాలు ఉపకరిస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు మరియు తల్లిదండ్రులు గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్లు యాదమ్మ, అండాలు, సుజాత మొదలైన వారు పాల్గొన్నారు...

## శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు



ప్రత్యేక పూజలునిర్వహించి నమునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి- లక్ష్మీ దంపతులు

చౌటుప్పల్,జులై17 (నిజం చెబుతాం):

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలోని శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ ఆది మహావిష్ణువు దేవాలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి–లక్ష్మి దంపతులు,డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మరియు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు దేవాలయానికి విచ్చేసి, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవలో రాజగోపాల్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొహరం వేడుకల్లో పాల్గొన్న ఎం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ



రాజాపేట,జూలై17(నిజంచెపుతాం)

తెలంగాణ సాంప్రదాయాలను,మత సామరస్యతను చాటి చెప్పే పండుగ,సమాజ శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల త్యాగాలను స్మరించుకుంటూ,జరుపుకునే పండుగ మొహర్రం అని ఎం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ అన్నారు.రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలో బుధవారం కుటుంబ సభ్యులతో పీరీలకు దట్టికట్టి మొక్కులు చెల్లించుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు,మొహరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఎండి యాకోబ్,ఎండి అన్వర్,అన్ని దళిత సంఘాల,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో గల మత్స్య కార్మికులకు ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ప్రతి కుటుంబానికి రుణాలు ఇప్పించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ గోదా శ్రీరాములు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 17(నిజం చెపుతాం)

మత్స్య కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సమితి సమావేశం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హాజరై ప్రసంగిస్తూ గత ప్రభుత్వం మత్స్య కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి కుటుంబానికి రుణాలు ఇప్పిస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయన అన్నారు.ఈ సమావేశం ఈగల లింగం గారి అధ్యక్షతన జరిగింది.గోద శ్రీరాములు ప్రసంగిస్తూ గ్రామాల పరిధిలో ఉండబడిన చెరువులు కుంటలు పూడికలు తీయించాలని రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సహకార సంఘాలకు నాణ్యత గల చేప పిల్లలను ఉచితంగా సంఘాల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే చేపల వేటకు వెళ్లే కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని 20 లక్షలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు, గుర్తింపు కార్డులు కొత్తగా సహకార సంఘాల ఏర్పాటుకు అర్జీలు పెట్టుకున్న వారికి సహకరించాలని కోరారు. సంఘంలో సభ్యునిగా చనిపోయిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు చేయాలని కోరారు.మత్స్య కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు చెక్క వెంకటేష్ మత్స్య కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్యమైన వెంకటేష్ బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల అశోక్,మత్స్య కార్మిక సంఘం నాయకులు ఇండ్ల అంజయ్య,ఈగల లింగం, పుల్లూరి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండ స్వయంభు శంభు లింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



సంస్థాన్ నారాయణపురం జులై 17 (నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండలో తొలి ఏకాదశి పండుగ సందర్భం గా రాచకొండ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ పర్వదినం సందర్భంగా అధిక సంఖ్య లో స్వామీ వారి దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు శరత్ చంద్ర శర్మ,దేవాలయ సిబ్బంది రాజు,మాజీ సర్పంచ్ నల్లబోతు భారతమ్మ,మారైయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కైసర్



సంస్థాన్ నారాయణపురం జులై 17 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో మొహరం పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ హాజరయ్యారు.అనంతరం కైసర్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి ప్రతీకగా నిలిచిన మొహరం ధర్మ పరిరక్షణ, మానవ సేవ,త్యాగం వంటి మహత్తర సందేశాన్ని ఈ మొహరం పండుగ గుర్తు చేస్తుంది అని త్యాగ నిరతికి, అనిర్వచనీయ సహనానికి మొహరం ప్రతీకగా నిలుస్తుందని కైసర్ పేర్కొన్నారు.తరతరాలుగా తెలంగాణ గ్రామాల్లో హిందూ ముస్లింలు కలిసి పీర్ల ఊరేగింపు నిర్వహిస్తారని గుర్తు చేసుకున్నారు.కుల మతాలకు అతీతంగా ప్రజల మధ్య సఖ్యతకు,ఐక్యతకు వారధిగా మొహరం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు చుక్క సైదులు, గొందిగళ్ళ రాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంధోల్ మైసమ్మ 19వ బోనాలోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



చౌటుప్పల్,జులై17 (నిజంచెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో నెలకొన్న శ్రీ ఆంధోల్ మైసమ్మ దేవస్థానం 19వ బోనాల ఉత్సవ కార్యక్రమం తేదీ20-7-24 శనివారం నుండి తేదీ 22-7-24 సోమవారం వరకు ఏర్పాటుచేసిన వాల్ పోస్టర్లు మరియు కరపత్రములను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బోనాల ఉత్సవనందు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి ఎస్.మోహన్ బాబు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు చికూరి మల్లారెడ్డి,బుర్ర స్వామి గౌడ్,ముదిగొండ రమేష్,గుండు శ్రీహరి గౌడ్,చిట్టెంపల్లి జంగయ్య, ఈర్దుల విజయ్,గంగదారి గణేష్,అత్తపురం అంజిరెడ్డి,ఏలువర్తి రవీందర్,గుర్రం పోచయ్య,మీసాల బాలమణి,గుండ్ల చంద్రశేఖర్,కంచర్ల ప్రదీప్ రెడ్డి,బాలగోని శ్రీకాంత్,మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మాదిరిగానే చేనేత కార్మికుల బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి

**చేనేత సహకార సంఘం అధ్యక్షులు బొల్ల విఠల్**



సంస్థాన్ నారాయణపురం జులై 17 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం చేనేత కార్మికులు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను రైతులకు మాదిరిగానే మాఫీ చేయాలి నారాయణపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు బొల్ల విఠలయ్యా ప్రభుత్వాన్ని కోరారు.

చేనేత పరిశ్రమ మీద ఆధారపడి చేనేత వస్త్రాల తయారీకి బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను నేడు తెలంగాణ ప్రభుత్వం రైతులకు 2 రెండు లక్షల రుణాలను మాఫీ చేస్తున్నట్లుగానే చేనేత కార్మికుల రుణాలను మాఫీ చేయాలని,గత కొన్ని సంవత్సరాలుగా చేనేత వస్త్రాలు అమ్ముడుపోక పేదరికంలో జీవిస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ వృద్ధాశ్రమంలో ఘనంగా కొడదాల నాగార్జున జన్మదిన వేడుకలు



చింతపల్లి,జూలై 17 నిజం చెపుతాం

చింతపల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ వృధాశ్రమంలో నసర్లపల్లి గ్రామానికి చెందిన కొడిదాల నాగార్జున జన్మదినం సందర్భంగా బుధవారం నాడు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, భోజనవసతిని కల్పించారు. కేక్ కట్ చేసి నా అనంతరం ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అంటూ వృద్ధాశ్రమంలో నాజన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు వృద్ధులు తన తల్లిదండ్రులు లాంటివారిని, దేవుని ఆశీస్సులు పెద్దలఆశీస్సులు తనపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అనంతరం నాగార్జునను ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయుష్షుతో జీవించాలని వృద్ధులు నాగార్జునను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ హంగులు ఆర్భాటాలు అనవసరమైన ఖర్చులు చేయకుండా వారి యొక్క ప్రత్యేక కార్యక్రమాలను నిరుపేదలకు, నిరాశ్రయులకు, వృద్ధులకు అండగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వృద్ధుల ఆశీర్వాదంతో ముందుకు కొనసాగుతారని అన్నారు. జన్మదిన వేడుకలో కొడిదాల గణేష్, రాసిక శివ,పి. వెంకటేష్,పసుపుల జగన్, కన్నయ్య, పి. భరత్,పి. భాగ్యలక్ష్మి, శ్యామల, తేజశ్రీ, పూజశ్రీ తదితర మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



మిర్యాలగూడ రూరల్ పోలీస్ మిర్యాలగూడ ప్రతినిధి జులై 17(నిజం చెపుతాం).

ఈరోజు అనగా 17.07.2024 రోజు ఉదయం 5 గంటల సమయంలో మేము కొత్తగూడెం గ్రామం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా మిర్యాలగూడెం వైపు నుండి ఆంధ్ర వైపుకు వెళుతున్న ఒక అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనం నెం టీఎస్08 డిపి టి ఆర్ 5888 దాని నిండా తెల్ల బస్తాలు కలిగి ఉండి దానిపైన టార్పాలిన్ కప్పబడి ఉన్నందున అనుమానంతో అట్టి వాహనాన్ని ఆపుటకు ప్రయత్నించగా మమ్మల్ని చూసి ఆపకుండా పారిపోతుండగా వెంబడించి కొద్ది దూరంలో పట్టుకొని చూడగా అందులో 60 తెల్ల బస్తాలలో సుమారు 30 క్వింటాల వరకు పిడిఎస్ బియ్యం కలిగి ఉన్నాయి వాహనం డ్రైవర్ను అందులో గల మరో వ్యక్తిని విచారించగా పెన్పహాడ్ మండలం నాగులపాటి అన్నారంకు చెందిన పిండి పూలు పర్వతాలు అను యజమాని పిడిఎస్ బియ్యం లోడ్ చేసి పంపిస్తూ ఆంధ్రాలో నరసింహారావు అను వ్యాపారి వద్ద అన్లోడ్ చేయుటకు పంపిస్తే వెళుతున్నామని తెలిపినారు ఇట్టి అక్రమ పిడిఎస్ బియ్యం లోడును వాహన డ్రైవర్ కార్తీక్, వాహనంలో ఉన్న మరో వ్యక్తి గోపి, వాహన యజమాని పర్వతాలు, బియ్యం కొనుగోలు చేయు నరసింహారావు అను నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగింది

లిఎవరైనా గాని ప్రభుత్వ%శీ% రేషన్ షాపులకు సరఫరా చేసే పిడిఎస్ బియ్యంను అక్రమంగా కలిగి ఉన్న, వ్యాపారం చేసిన అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొబడును గత మూడు నెలల కాలంలో 11 కేసులు నమోదు చేసి 330 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీన పరుచుకోవడం జరిగింది.

# సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం




చింతపల్లి జూలై 17 (నిజం చెపుతాం)

చింతపల్లి మండల పరిధిలోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆర్.ఎం.పి పిఎంపి గ్రామీణ వైద్యుల శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రభుత్వ గుర్తుమనిస్తూ మరియు శిక్షణ పొందని వారికి కూడా శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలను ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటించిన సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతూ చింతపల్లి మండల గ్రామ వైద్య సోదరులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యుల సంఘం అధ్యక్షులు ఏకుల సైదులు,ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,ఈసీ నెంబర్స్ ఎండి ఖలీల్,గౌరవ సలహాదారులు ఎస్ ఎస్ చారి,నాగార్జున చారి,ప్రచార కార్యదర్శి చందు,అరుణ్ కుమార్,రవి,గౌరవ అధ్యక్షులు ఎండి నిజాముద్దీన్,వెంకటయ్య,కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ,నవీన్ చారి,శివ,జంగయ్య,నరసింహారాజు,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రికి,రాజగోపాల్ రెడ్డికి, తెలంగాణ రైతుల తరపున ధన్యవాదాలు



రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వాక్యాలు అర్థరహితం.

రేషన్ కార్డుంటేనే రైతు రుణ మాఫీ వర్తిస్తుందని జరుగుతున్న ప్రచారం సరైనది కాదు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం జులై 17(నిజంచెపుతాం):రైతు రుణమాఫీ పై ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మునగాల రమణారెడ్డి.రుణ మాఫీకి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఒక యూనిట్గా పరిగణిస్తుంది.అర్హులైన రైతు కుటుంబాలందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుంది.ఈ విషయంలో అనుమానాలు,అపోహలకు తావు లేదు.గతంతో పోలిస్తే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అదనపు నిబంధనలేమీ విధించలేదు.కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డులు అని తెలియజేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం దేశమందరి దృష్టిని ఆకర్షించేలా భారీ మొత్తం ఈ పథకానికి రూ.31 వేల కోట్ల నిధులు కేటాయించింది.దీంతో రాష్ట్రంలో దాదాపు 30 లక్షల రైతు కుటుంబాలు రుణ విముక్తి పొందుతున్నాయని తెలియజేశారు.ప్రతిపక్షాలు ఓర్వలేని కార్యక్రమాలు చేస్తున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన ఆలేరు మున్సిపల్ పాలకవర్గం




అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువ నిర్మాణం కోసం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిధులు వెచ్చించి సమస్యను పరిష్కరించాలి.

సిపిఎం పోరుబాట డిమాండ్

ఆలేరు జులై 17 (నిజం చెపుతాం)

సిపిఎం పోరుబాట లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని శివాలయం నుండి ఆయిల్ మిల్ రైస్ మిల్ వరకు ఉన్నటువంటి మురుగు కాలువను సిపిఎం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని మురుగు కాలువలు దాదాపు 30 సంవత్సరాలు పూర్వం నిర్మాణం జరిగాయని అవి చాలా చోట్ల శిథిలావస్థకు చేరినయని వాటిని పునర్నిర్మానం చేయకపోవడం వలన ఎక్కడికక్కడ కూలిపోయి మట్టితో కప్పపడ్డాయని శివాలయం నుండి ఆయిల్ మిల్ వరకు ఉన్నటువంటి ప్రధాన కాలువ నిండిపోవడం వలన సుభాష్ నగర్ లోని మహాలక్ష్మి రైస్ మిల్ కటిక బస్తీ పాత ఎమ్మార్వో కార్యాలయం వీధులలో మురుగు కాలువలు ఎక్కడికి అక్కడ నిండిపోయాయని మురుగు నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని దోమలు విపరీతమైన దుర్గంధం తో రోగాల బారిన పడుతున్నారని అన్నారు.అనేకసార్లు పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కంటి చూపు చర్యగా అరా కోర సిబ్బందితో పూడిక తీయడం వలన ఎలాంటి ప్రయోజనం లేదని,ఈ ప్రాంతంలో ఎక్కడ చూసినా మోరీల దగ్గర చెత్తాచెదారం మోరీలు నిండిపోయి కంపు కొడుతున్నటువంటి వాసన తో ఈ ప్రాంతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మురుగు కాలువల నిర్మాణం కోసం ఎన్నిసార్లు పాలకవర్గం అధికారులను మొరపెట్టుకున్న నిధులు లేవని తప్పించుకుంటున్నారని ప్రజల సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనారని అన్నారు.ఈ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి మురుగు కాలువ నిర్మాణం కోసం తమ నిధులను కేటాయించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని సిపిఎం బృందం డిమాండ్ చేసినది. నాయకులు మొరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు, చింతల నాగరాజు,చెక్క పరశురాములు,వడ్డిమాను విప్లవ్,మైలారం రమేష్,ఎండి ఖలీల్,ఎర్ర రాజు,దండు నాగరాజు,ఎండి.అఖిల్,ఎండి.మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ బీ నగర్ లో పీర్ల పండుగ సందర్భంగా దట్టిలు,పూల సిరా అందజేసిన పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 17(నిజం చెపుతాం)

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఆర్ బి నగర్ లోని పీర్ల పండుగ ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆర్ బీ నగర్ లో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.నిర్వాహకులు విద్యుత్తు కాంతులను,అగ్ని గుండం, భక్తుల కోసం మౌళిక సదుపాయాల కల్పించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించారు. అసేదూల హారితి,కాళ్ళ గజ్జెలు ఇమ్మతి,డప్పుల మోతలతో ఆట,పాటలతో అప్రాంతమంత దద్దరిల్లింది.పీర్ల పండుగ సందర్భంగా తంగేళ్లపల్లి రవికుమార్ పూల సిరా, దట్టీలు,సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కుల మతాలకు అతీతంగా అత్యంత వైభవంగా పండుగ ఉత్సవాలను జరుపుకోవడం ఇలాంటి సంప్రదాయం అనాదిగా వస్తుందని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలను శాంతి, సామరస్యం,సమైక్యతను గుర్తు చేసేది పీర్ల పండుగ అన్నారు. ప్రతి ఒక్కరూ పండుగ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.మొక్కిన, మొక్కుల విధంగా దర్శించుకున్నారు,కోరిన కోరికలు తీరుతాయని భక్తుల అనాదిగా భక్తుల విశ్వాసం అన్నారు.కౌన్సిలర్ మహమ్మద్ సల్లవుద్దిన్, జలీల్ ఖాన్,యాదగిరి, సత్యనారాయణ, సలీం, శంకర్,ముతవలీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 17(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి బుధవారం ప్రజాభవన్ లో పాల అభిషేకం చేశారు. రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో తెలిపినట్లుగానే తెలంగాణ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్కల సమక్షంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్కల చిత్రపటానికి పాలాభిషేకం చేసారు.ఈ సందర్భంగా రైతుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.



టీజేయు జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జులై 17(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా ఆధ్వర్యంలో డాక్టర్.సుమంత్ కంటి హాస్పిటల్ సహకారంతో ఈ నెల 21న ఆదివారం రోజున నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షానూర్ మాట్లాడుతూ..జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏదైనా కంటి సమస్యలు ఉన్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. నిర్వహించిన అనంతరం డాక్టర్ సూచన మేరకు కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడునని,సమయం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం1 గంటల వరకు,విజయ్ భార్గవ్ హాస్పటల్ పక్కన, మీనా నగర్, భువనగిరి పట్టణ లోని ఈ ఉచిత కంటి వైద్య శిభిరంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాల్సిందే



అర్ధరాత్రి పూట రోడ్డుపై నిరుద్యోగులు నిరసనలు ప్రభుత్వ పనులకు బిల్లులు చెల్లించాలంటే బీ.ఆర్ టాక్స్ వసూలు అక్రమ ఇసుక రవాణా వరంగా మారింది

కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం.

బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 17(నిజం చెపుతాం)

రాష్ట్రంలోనే అన్ని ప్రభుత్వ శాఖల విభాగంలో కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యం అయ్యాయని,గత అయిదు దశాబ్దాల నుండి రాజకీయాల్లో ఉన్నానని, అధికారం చేపట్టిన ఆరు నెలలలోనే ఇంత ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని నేను ఎన్నడూ చూడలేదని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డితో కలిసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర రైతులకు ఏక మొత్తంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని రైతులందరికీ వర్తింప చేయాలని,రుణమాఫీకి ఏది ప్రమాణికమో ప్రభుత్వం గందరగోళంలో పడిందని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు 2018 సంవత్సరం నుండి రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు రైతులను మోసగించడమే అని అన్నారు. దీనికంటే ముందు రైతులు అప్పులు తీసుకున్న రైతులు వారు రైతులు కారాని ప్రశ్నించారు. రుణమాఫీని తప్పించుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, తెల్ల కార్డు పేరిట రుణమాఫీని చేయడంలో రైతులను దగా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలోని 100% రైతులకు రుణమాఫీ చేయాల్సిందే అని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యక్ష పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం చూస్తుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇతర పార్టీలను నాయకులను మార్చుకుంటే రాళ్లతో కొట్టమన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను రికార్డులను వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ చైర్మన్ కొలుపుల అమరేందర్, మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,

కల్లూరి రామచంద్రారెడ్డి, సుధాగాని శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్,కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు జనగాం పాండు,అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎట్టా బోయిన గోపాల్, తాడేం రాజశేఖర్, తాండూరు బిక్షపతి,కంచి మల్లయ్య,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీలో చేరిన సూర్యాపేట మండల BRS నాయకులు మాలి అనంత రెడ్డి



సూర్యాపేట్ జూలై 17 నిజం చెపుతా%శీ% న్యూస్ :

ఈరోజు మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారి సమక్షంలో సూర్యాపేట మండల %దీ=ూ% నాయకులు మాలి అనంత రెడ్డితో పాటు సుమారు 200 మంది %దీ=ూ% నాయకులు, కార్యకర్తలు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి కాంగ్రేస్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి గారు, సూర్యాపేట మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట్ జూలై 17 నిజం చెపుతాం న్యూస్ :

తొలి ఏకాదశి సందర్భంగా లిలి సూర్యాపేట పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లిరాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి గారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.


## త్యాగానికి ప్రతిరూపం మొహరం పండుగ



పెన్ పహాడ్ జూలై 17 నిజం చెపుతాం:

హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక మొహరం మండల పరిధిలో మొహరం సందర్భంగా అనంతారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించిన ముస్లిం మైనార్టీ అధ్యక్షులు పెన్ పహాడ్ మండలం పరిధిలో వివిధ గ్రామాల్లో హిందువులు ముస్లింలు కలిసి భక్తిశ్రద్ధలతో మొహరం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విభిన్న కుల,మతాల ఐకమత్యమే తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం ఈ సందర్భంగా అసైదుల హారతి కాళ్ల గజ్జల గమ్మతి అంటూ పాటల మధ్య పీర్లను గ్రామలోని పూరవీధులలో ఊరేగింపు నిర్వహించారు. .మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ పీర్ల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాచరిక వ్యవస్థ పునరుద్ధన%శీ%గా భావించిన మహమ్మద్ ప్రవక్త మనుమడు హాజరత్ ఇమామ్ హుస్సేన్ ప్రజలను చైతన్య వంతులను చేసి ప్రకటించడానికి సిద్ధపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ముజావర్ సోను, లతీఫ్, చాందు మైబెల్లి,షఫీ సాజిద్, సైదులు,బాజీ,సొందు, సలీం సమీర్, యూసఫ్ ఆసిఫ్ జానీ బాబు జాన్ బి, రేష్మ,మై బా,బేగం తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



పంచాయితీ కార్యదర్శి రమేష్

పెన్ పహాడ్ జూలై 17 నిజం చెప్పుతాం:

గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లింగాల పంచాయతీ కార్యదర్శి రమేష్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన లింగాల గ్రామంలో పారిశుధ్య పనులు పరిశీలించారు గ్రామంలో దోమల నివారణకు హైడ్రోక్లోరిడ్ , తిమోపాస్ పిచికారి చేయించినారు. బ్లీచింగ్ పౌడర్ డ్రైనేజీలలో వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రతి చోట వీధులలో గ్రామపంచాయతీ సిబ్బందిచే చల్లించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నసీమా,, ఆశా వర్కర్ ఆర్ కనకమ్మ, గ్రామ పంచాయితీ సిబ్బంది ఆర్ వెంకన్న, ఆర్ శ్రీనివాస్, ఆర్ సైదులు, బి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో ఘనంగా తొలి ఏకాదశి పర్వదినం



తుంగతుర్తి ప్రతినిధి జులై 17 నిజం చెపుతాం

తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని గ్రామాల్లోని దేవాలయాలు భక్తులు నిద్ర లేచి తలంటు స్థానం ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేకంగా పాయసాలు తయారు చేసుకుని, ఆలయాలకు చేరుకొని ఆలయ అర్చకులు కాటూరి రామాచార్యులు ఆధ్వర్యంలో రామాలయంలో పూజలు నిర్వహించి అనంతరం భక్తులు పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరపు సరస్వతి ,తల్లాడ సూర్య కళ ,తల్లాడ పద్మ ,బండారు విజయ , తోట సులోచన, ఈగ కవిత, విజయ, మహిళా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెనాల్ పనులలో నాణ్యతా పరీక్షలు నిర్వహించాలి



అంబేద్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని ప్లే కార్డ్స్ తో నిరసన

హుజూర్నగర్ జూలై 17 (నిజం చెపుతాం)

మెగా కంపెనీ వారి అనుబంధ కంపెనీల సబ్ కాంట్రాక్టర్లు చేస్తున్న హుజూర్నగర్ పరిధిలోని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనులకు సంబంధించి నీటిపారుదల శాఖా అధికారులు , క్వాలిటీ కంట్రోల్ అధికారులు నాణ్యతా పరీక్షలు నిర్వహించాలని ప్రజా కళాకారుడు బాదే నరసయ్య , ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు సోమగాని నరేందర్ గౌడ్ ల ఆధ్వర్యంలో హుజూర్ నగర్ లో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్దనోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని చేతిలో ప్లకార్డులు పట్టుకొని బుధవారం నాడు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ వద్ద మూడు పిల్లర్లు కృంగుటకు కారణమైన మెగా కంపెనీకి మరియు వారి అనుబంధ కంపెనీల సబ్ కాంట్రాక్టర్లకు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులను, కాల్వకట్ట పనులను కేటాయించడం సరికాదన్నారు. మెగా కంపెనీ వారి సబ్ కాంట్రాక్టర్లు చేస్తున్న ఈ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించక పోతే ప్రజాధనం, ప్రభుత్వ ధనం దుర్వినియోగమయ్యే అవకాశం ఉందనీ మరియు ఆయకట్టు రైతులు తమ పొలాలకు సాగునీరు అందక ఇబ్బంది పడే దుస్థితి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లింగం కృష్ణ, రేఖ సైదులు, సోమ గాని నాగేశ్వరరావు , సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల నెంబర్ ప్లేట్ లేకపోతే కఠిన చర్యలు తప్పవు కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్



కోదాడ,జూలై 17 (నిజం చెపుతాం) నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్, వాహనాలకు నెంబర్ ఉండి వాటిపై నెంబర్లు అస్తవ్యస్తంగా ఉండి కనిపించకపోవడం లాంటివి వాటిపై కూడా చర్యలు తీసుకుని సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఇదే కాకుండా వాహనాలకు సంబంధించి లైసెన్సులు,ఇన్సూరెన్స్,హెల్మెట్ కలిగి ఉండాలని వాహనదారుల యజమానులకు స్పష్టం చేశారు. అలాగే మితిమీరిన వేగంతో పాదచారులకు తోటి వాహనదారులకు రాష్ డ్రైవింగ్ మరియు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ముఖ్యంగా ఇలాంటి వాటిపై చర్యలు తీసుకుంటామనే విషయం తెలిసినప్పటి కూడా కొంత మంది నిర్లక్ష్యంగా ఉంటున్నారని అన్నారు. గతంలో వివిధ రకాలుగా అపరాధ రుసుములు విధించినప్పటికీ కూడా ఆ విషయాన్ని పట్టించుకోకపోవడం మంచి పద్ధతి కాదని కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ తెలిపారు.

## పీర్ల పండుగకు ఐదువేల ఆర్థిక సాయం అందజేత

ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుశీల పాండు



పెన్ పహాడ్ జూలై 17 నిజం చెప్తాం:

పెన్ పహాడ్ మండలం లో గుడెపు కుంట తండ తండాలో పీర్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు పీర్ల ఊరేగింపులో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు సుశీల పాండు దంపతులు ఐదువేల రూపాయలు పీర్ల పండుగకు విరాళం అందజేసినారు అంగరంగ వైభవంగా పీర్లను ఎత్తుకొని ఇంటింటికి తిరగడంతో భక్తులు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు తర తరాల నుండి గిరిజనులు పీర్ల ప%శీ%డుగ(మొహరం ) జర్పుకుంటూ వస్తున్నారు. ఊరిలో ఉన్న ప్రతి కుటుంబం కుల మతాలకు అతీతంగా తూచ తప్పకుండా చాలా గొప్పగా ఈ పండగను జర్పుకొడం విశేషం అనే చెప్పాలి. అయితే ఈ సారి పండుగ ఇంకా గొప్పగా చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయురాలు భూక్యా సుశీల పాండు 5016/- రూ. విరాళం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ , వల్య, సైదా, భిక్కు, సాయికిరణ్ గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో మహిళ మృతి



తుంగతుర్తి ప్రతినిధి జూలై 17 నిజం చెపుతాం

ప్రమాదవశాత్తు కరెంట్ షాక్తో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సంగం గ్రామానికి చెందిన యేష మల్ల జయమ్మ 54 ఇంటిలో సంపు దగ్గర కరెంటు వైర్ తగిలి షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. జరిగిన సంఘటనపై తుంగతుర్తి పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా దీనితో ఎస్ఐ ఏడుకొండలు ప్రభుత్వ దవాఖానా లో పోస్టుమార్టం నిర్వహించి, కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోదాడ,జూలై 17 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని అతిథి గ్రాండ్ హోటల్ నందు స్నేహ జూనియర్ కళాశాల 1993బ95 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ గణిత శాస్త్ర అధ్యాపకులు,ఈవిరెడ్డి విద్యా సంస్థల చైర్మన్ యస్ యస్ రావు మాట్లాడుతూ 30 సంవత్సరాల తర్వాత విద్యార్థులు ఇలాంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. విద్యార్థులు అందరూ మంచి స్థాయిలో ఉన్నారని,సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి గురువులు యస్ యస్ రావు,యస్. రమేష్, కోమలాదేవి,ప్రకాష్, కె.శ్రీనివాస రావు లను శాలువా కప్పి పూల వేసి మెమెంటో తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆనాటి ప్రిన్సిపాల్ యన్.చెన్నారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థులు అరుంధతి,రజిని,శైలజా,కవిత,హసీనా,శిరీష,రమేష్,సురేష్, రవి వర్మ,ప్రసాద్,కోటేశ్వర రావు, రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా మీసేవ కేంద్రాలు

పెన్ పహాడ్ జూలై 17 నిజం చెబుతాం:

మండలంలో మొదటి విడతగా మూడు గ్రామాలు ఎంపిక

ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ ప్రైవేటుకు చెందిన వందలాది మందికి సేవలు అందిస్తున్న మీసేవ కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన విషయం విధితమే ఇందుకుగాను పెన్ పహాడ్ మండలంలో మూడు గ్రామాలను మొదటి విడతగా పెన్ పహాడ్ మండల కేంద్రానికి ఒకటి, అనంతారం, గాజుల మల్కాపురం, గ్రామాలకు మూడు మీసేవ కేంద్రాలు మంజూరైనాయి దీనికి సంబంధించిన అప్లికేషన్లను సంబంధిత అధికారులు గ్రామాలలోని మహిళా సంఘాల లీడర్లు సభ్యులతో కలిసి తీర్మానాలు చేసి మహిళా స్వయం సహాయక సంఘాలు మీ సేవ కేంద్రాలను. దరఖాస్తు చేసుకోవాలి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కంప్యూటర్లో నైపుణ్యత కలిగిన సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు మీసేవ కేంద్రానికి అర్హులని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు ప్రతి గ్రామములో మీసేవ కేంద్రానికి 2.50 లక్షలు మీసేవ కేంద్రం ఏర్పాటుదారులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది దరఖాస్తు చేసుకునేవారు మహిళ పొదుపు సంఘములో సభ్యురాలి అయ్యి ఉండాలి.


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా కార్యదర్శి ఎండి జాన్మియా



మాడలపల్లి మండలం జులై 17 (నిజం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జానుమియ మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు హర్షం వ్యక్తం చేశారు ఉమ్మడి వేములపల్లి మాడుగుల పల్లి మండలంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి రూరల్ మెడికల్ అసోసియేషన్ తరపున పాలాభిషేకం చేశారు ఆర్ఎంపీ పి.ఎం.పి గ్రామీణ వైద్యులకు రేవంత్ రెడ్డి చట్టబద్ధత కల్పిస్తున్నటువంటి సందర్భంతో ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ జారీ చేయడానికి తీసుకున్నటువంటి నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు డు నూకపంగా శ్రీనివాస్ మరియు గోవర్ధన చారి జిల్లా అధికార ప్రతినిధి నిమ్మల వెంకన్న మండల సహాయ కార్యదర్శి గడ్డమీద సైదులు ఎస్.కె రసూల్ రమణ లక్ష్మణ్ రాజేష్ నాగేందర్ గోవర్ధన్ చారి సునీల్ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు



సూర్యాపేట జూలై 17 నిజం చెపుతా%శీ% న్యూస్ :

ఉగాది తర్వాత వచ్చే పండుగలలో మొదటి పండగ అయిన తొలి ఏకాదశి వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాంబశివ స్వామి వారికి పంచామృతములతో అభిషేకం నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు స్వయంగా స్వామివారి గర్భగుడిలోకి ప్రవేశించి తమ అస్వహస్తాలతో అభిషేకం చేసుకునే విధంగా ఏర్పాటు చేశారు. తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా సామూహికంగా శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సోమ శ్రీశైలం దేవర్శెట్టి సోమయ్య యామా వెంకటేశ్వర్లు బ్రాహ్మణపల్లి దేవి దత్తు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, కనక రత్నం జగదీశ్వరి దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో తొలి ఏకాదశి పర్వదిన సందర్భంగా తహసిల్దార్ రోడ్డులోని శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో వర్షాలు పడి రైతులంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

పలు దేవాలయాల్లో పూజలు

తొలి ఏకాదశి సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, సాయిబాబా దేవాలయంలో భక్తులు తెల్లవారి నుండి పోటెత్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా దేవాలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.

## 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక


- బిఆర్ఎస్ పార్టీ మునిగిన పడవ ఇక గంగలో కలిసినట్టే పార్లమెంట్లో ఒక్క సీటు కూడా రాకపోవడమే నిదర్శనం
- ఇంకా పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉంటది
- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



సూర్యాపేట్ జూలై 17 నిజం చెపుతా%శీ% న్యూస్ :

బుధవారం జిల్లా కేంద్రంలోని పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో పులగం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరెగూడెం కుదుసు వారి గూడెం బాలెంల దాస్ తండ గ్రామాల నుండి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో 200 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిన వారిని సాధనంగా ఆహ్వానిస్తామన్నారు ఆరు గ్యారెంటీలు ఇందిరమ్మ ఇల్లు 10 లక్షలు ఆరోగ్యశ్రీ ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు నా సొంత గ్రామమైన ఆరెగూడెంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి 5 లక్షలతో ఇల్లు కట్టించే బాధ్యత నాదే అని తెలిపారు. కొత్తవారు పాతవారు అందరూ సమానమే అందరిని సమన్వయం చేసుకొని ముందుకు పోదాం 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ విద్వాంశం సృష్టించారన్నారు 7 లక్షల కోట్ల అప్పు చేసిందన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ఒక లక్ష 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెడితే నాలుగు టిఎంసిల నీళ్లు ఎక్కడ ఆగే పరిస్థితి లేదన్నారు మేడిగడ్డ దగ్గర ఇంజనీర్లు తుమ్మేడు అట్టి దగ్గర కావాలంటే కెసిఆర్ ఆయన సొంతంగా మెడిగడ్డ దగ్గర కట్టించారు ఈరోజు ఆ పిల్లర్లు కూలిపోతున్నాయి రాష్ట్ర ప్రజలందరూ ఆలోచించాల్సిన విషయం నేను పుట్టక ముందు కట్టిన నాగార్జునసాగర్ ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఉందన్నారు వీళ్ళు కట్టిన ప్రాజెక్టులు ఎంత దుర్మార్గం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని చక్కదిద్దే పనిలో ఉన్నారని తెలియజేశారు నాలుగు నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ని గ్రూప్ వన్ గ్రూప్ టూ నిర్వహిస్తుంటే కొంతమంది చేతకాని సన్నాసులు పనికిరాని దద్దమ్మలు పోస్ట్ పోన్ చేయాలని కృత్రిమ ఉద్యమాలు చేయటం సిగ్గుచేటు అన్నారు రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. ప్రైవేట్ రంగంలో రానున్న రోజుల్లో 30 లక్షల ఉద్యోగాలు ఇవ్వబోతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో గట్టు శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకన్న నాయక్, రమణారెడ్డి, శశి ఉల్లా, డాక్టర్ రామ్మూర్తి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేరెళ్ల మధు, వెలుగు వెంకన్న, మాజీ కౌన్సిలర్స్ దేవేందర్, వాసు, కౌన్సిలర్స్ లింగా నాయక్, శీను, వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు స్వామి నాయుడు, మాజీ సర్పంచ్ ప్రభాకర్, అంజయ్య, ఉపేందర్, శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఆరెగూడెం గ్రామ అధ్యక్షులు వెంకటరెడ్డి, యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట జూలై 17 నిజం చెపుతా%శీ% న్యూస్:

– వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రముఖ నగరాలకు చెందిన దవాకానాల ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగ చేసుకోవాలని వివేకానంద వృద్ధాశ్రమ నిర్వాహకులు సవరాల సత్యనారాయణ అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద వృద్ధాశ్రమంలో హైదరాబాద్కు చెందిన కంచి కామకోటి వారి శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంటి సంబంధిత వ్యాధులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు మందులు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రి ఆర్గనైజర్ బాలరాజు మాట్లాడుతూ ఆసుపత్రి ఆధ్వర్యంలో 30 లక్షలు కంటి ఆపరేషన్లు ఐదు కోట్ల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్ అవసరం ఉన్న వారిని హైదరాబాద్కు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించే నెల తరువాత మళ్లీ వచ్చి వారిని పరీక్షించడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు రిషాయ్, వేదిక, పార్వతి, గోల్డెన్, సందీప్, వృద్ధాశ్రమ ట్రస్ట్ సభ్యులు తల్లాడ కృష్ణమూర్తి, బండి శ్రీనివాస్, కొత్త మల్లికార్జున్, కోటగిరి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

# క్వారీ గుంతలో ఈతకు వెళ్లి ముగ్గురు మృతి







- బంధువుల ఇంటికి వచ్చి ఈతకు వెళ్లి ముగ్గురు మృత్యువాత
- చుట్టపు చూపుగా వచ్చి ఒకేసారి ముగ్గురు మృతి చెందడంతో బొప్పారం లో విషాద ఛాయలు

ఆత్మకూర్ ఎస్ జూలై 17 (నిజం చెబుతాం): సూర్యాపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం బొప్పారం గ్రామంలో పల్లె ప్రకృతి అందాలను తిలకిస్తూ ఈత సరదా తో క్వారీ గుంటలో పడి ముగ్గురు మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామానికి చెందిన తిప్పారెడ్డి శ్రీపాల్ రెడ్డి (40) తన మిత్రుడు రాజు స్వగ్రామం నరసరావుపేట, ఆంధ్ర ప్రదేశ్ (45) కుటుంబం తో కలిసి శ్రిపాల్ రెడ్డి అత్తగారు ఊరు అయిన ఆత్మకూర్ ఎస్ మండలం బొప్పారం గ్రామానికి గత రెండు రోజుల క్రితం ఏకాదశి పండుగ అని వచ్చారు. బుధవారం ఉదయం పల్లె ప్రకృతి అందాలను చూద్దామని శ్రీపాల్ రెడ్డి అతని పెద్ద కుమారుడుచేతన్ రెడ్డి, చామల రాజు అతని ఇద్దరు కూతుర్లు, ఉషాంక (12) రిషిక ,శ్రీపాల్ రెడ్డి వదిన కూతురు వర్షిత మొత్తం ఆరుగురు గ్రామ సమీపంలో ఉన్న బిక్కేరు వాగు వద్దకు వెళ్లి కాసేపు సేద తీరారు. అటు తర్వాత శ్రీపాల్ రెడ్డి మామ ఉపేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రం వద్ద కు వెళ్లి వస్తు చెరువు సమీపంలో ఉన్న క్వారీ లో నీటిని చూసి ఈత కొట్టాలని సరదా పుట్టింది. క్వారీ గుంతలో లోతు తక్కువ ఉంటుందని ఈత సరదా కోసం వెళ్ళారు శ్రీ పాల్ రెడ్డి పెద్ద కొడుకు చేతన్ రెడ్డి కి ఈత వస్తుందని తెలిసి గు%శీ%తలోకి దిగి గుంత లోతు చూసి రమ్మన్నారు. గుంత లోతుగా ఉన్నదని చెప్పేలోగా రాజు, అతని పెద్ద కూతురు ఉషాంక, నీటి లోకి దిగారు లోతు ఎక్కువ ఉండడం తో నీటిలోకి జారి పడ్డారు.వారిని కాపాడే ప్రయత్నం లో శ్రీపాల్ రెడ్డి నీటి దగ్గరికి వెళ్లి నీటిలో జారి పడ్డాడు. అదే సమయంలో రాజు చిన్న కూతురు రితిక కూడా నీటిలో కి జారి%శీ%ది .ఈత వచ్చిన చేతన్ రెడ్డి చిన్న కూతురు రీతికను బయటికి తీసుకొచ్చాడు. అప్పటికే రాజు, ఉషాంక,శ్రీపాల్ రెడ్డిలు నీటిలో మునిగిపోయారు. బయట ఉన్న రాజు చిన్న కూతురు శ్రీపాల్ రెడ్డి బంధువుల అమ్మాయి బంధువులకు ఫోన్ చేసి సమాచారం చెప్పి కేకలు వేయడం తో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. ఈత రాకపోవడం తో అప్పటికే శ్రీపాల్ రెడ్డి ,రాజు, ఉషాంక లు నీటిలో మునిగి మృతి చెందారు. శ్రీపాల్ రెడ్డి ఖమ్మంలో బిల్డర్ గా పనిచేస్తున్నారు. రాజుది ఆంధ్రప్రదేశ్ లోని నరసరావుపేట కాగా గత కొంతకాలంగా హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నారు రాజు భార్య శ్రీపాల్ రెడ్డి భార్య క్లాస్ మెంట్ లు కావడంతో వారు రెండు కుటుంబాలు సన్నిహితంగా ఉంటున్నారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డి.ఎస్.పి రవి, సీఐ సురేందర్ రెడ్డి, ఎస్సై సైదులు సంఘటన స్థలానికి చేరుకొని మృతులను పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి తరలించారు.

## క్వారీ చేపట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి: గ్రామస్తులు

క్వారీ చేపట్టడంతో చుట్టుపక్కల పంట పొలాలు దెబ్బ చెట్టు ఉన్నాయని వారి ద్వారా పెద్ద పెద్ద గోతులు, బండలు ఏర్పడ్డాయని దాని ద్వారా తరచూ పశువుల తో పాటు మనుషులు కూడా ప్రమాదాల గురి అవుతున్నారని వారి చేపట్టిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతు ఋణమాఫీ లో ప్రభుత్వం రేషన్ కార్డు ను ప్రామాణీకంగా తీసుకుంటే అర్హులకు అన్యాయం జరుగుతుంది



పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి

గరిడేపల్లి జూలై 17 (నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రం లోని రైతులు అందరూ ఋణమాఫీ ఎప్పుడు జరుగుతుందా అని వెయ్యి కళ్ల తో ఎదురుచూస్తున్న తరుణం లో, ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే అర్హులైన సన్న చిన్నకారు రైతులు నష్టపోతారని రేషన్ కార్డు కాకుండా పట్టాదారు పాస్ బుక్ ను లెక్కలోకి తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన బుధవారం రోజు గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెరాస ప్రభుత్వ పది సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదని, తండ్రికి వున్న రేషన్ కార్డు లో కొడుకులు కూడ వున్నారని, వారు పెండ్లి చేసుకొని బార్య పిల్లలతో వేరుపడి వుంటున్నారని, వారు కూడా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తూ, బ్యాంకులలో వ్యవసాయ ఖర్చులకు అప్పులు తీసుకున్నారని, ప్రభుత్వ అవలంబిస్తున్న విదానం వలన వారు ఋణమాఫీకి అర్హులు కాకుండా పొయే ప్రమాదం వున్నదని ఆయన అందోళన వెలిబుచ్చారు. గత తెరాస ప్రభుత్వం పది సంవత్సరాల పాటు ఋణమాఫీ చేస్తున్నామని రైతులను నమ్మించి ఆశలు గొల్పి చివరికి వడ్డీ వరకు కూడ మాఫీ కాక గత ప్రభుత్వం మాటలు నమ్మి రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఈ ప్రభుత్వమైనా పట్టాదారు పాస్ పుస్తకం ప్రకారం అర్హులైన రైతులందరి రుణాలను మాఫీ చేయాలని, రైతుల ముఖాలలో సంతోషంను, వారి కుటుంబాలలో ఆనందం నింపాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## మండల కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు

పార్వతీపురం, జూలై 17( నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నిత్యావసర సరుకులు అయిన బియ్యం, కంది పప్పు ధరలు నియంత్రణకు జిల్లాలో ప్రత్యేక కౌంటర్లను పది రోజుల కిందట పార్వతీపురం, సాలూరు, పాలకొండలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నెల 17వ తేదీ నుండి ఇతర మండల కేంద్రాల్లో ఏర్పాటు చేశామని చెప్పారు. వినియోగదారులకు స్థిరమైన ధరలకు నిత్యావసర వస్తువులను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేశామన్నారు. రెడ్‌గ్రామ్ పప్పు (దేశావళి రకం), బి పి టి / సోనామసూరి ఫైన్ రైస్ (స్టీమ్డ్) మరియు బి పి టి / సోనా మసూరి ఫైన్ రైస్ (ముడి) బహిరంగ మార్కెట్లో రూ.181/-, 55.85/-, 52.40/- ధరలు ఉంటే ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కౌంటర్లులో రూ.160/-, రూ.49/-, రూ. 48/- లకే విక్రయించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక కౌంటర్లలో దేశావళి రకం రెడ్‌గ్రామ్ పప్పు కిలోకు రూ.160/- , బి పి టి లేదా సోనామసూరి స్టీమ్డ్ రైస్ రూ.49/- , ముడి బియ్యం రూ.48/- అని స్పష్టంగా చూపే బ్యానర్‌లను ప్రదర్శించాలని ఆమె పేర్కొన్నారు. కౌంటర్ల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం, ఆర్జీ పప్పు విక్రయించడం జరుగుతుందని అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ప్రత్యేక కౌంటర్లను సందర్శించి, విక్రయాలను పర్య వేక్షణ చేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆర్ఎంపీపీ ఎంపీలు పాలాభిషేకం



ధ్వని న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట జూలై 17 నిజం చెపుతా%శీ% న్యూస్ :

రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను గుర్తించి వారికి ఉచిత శిక్షణ ఇస్తామని ప్రకటించటం హర్షనీయమని ఆర్ఎంపి.పి ఎం పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల. లక్ష్మీ నరసయ్య అన్నారు బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి దామోదర్ రాజనర్సింహ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు సర్టిఫికెట్లను కూడా అందజేయాలని కోరారు మార్ముల ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్యం అందించడంలో ఆర్ఎంపీలు. పీఎంపీలు. ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను ఆదుకోవాలని అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి. పి.ఎం.పి .సంఘం ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి రాజేందర్.గౌరవ అధ్యక్షులు ఎస్.కె రహమతుల్లా. వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే గౌడ్. ఆర్గనైజింగ్ సెక్రటరీ జెర్రీపోతుల లక్ష్మణ్ గౌడ్. మీడియా కోఆర్డినేటర్ గోకంటి రాజబాబు రెడ్డి. సూర్యాపేట జోనల్ అధ్యక్షుడు కుమ్మరి వెంకన్న. తుంగతుర్తి జోనల్ అధ్యక్షుడు ఎస్కే నాగుల్ మీరా. కోదాడ డివిజన్ నాగరాజు. వివిధ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

సూర్యాపేట జులై 17 నిజం చెపుతా%శీ% న్యూస్:

ఉమ్మడి నల్గొండ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి వేముల నరేష్ సూర్యాపేట జిల్లాలో పనిచేస్తూ అనారోగ్యంతో అకాల మరణం చెందడం యావత్ తెలంగాణ సాంస్కృతిక కళాకారులకు తీరని లోటని ఎంతో భవిష్యత్ ఉన్న నరేష్ మృతి చెందడం ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని డి.పి.ఆర్.ఓ ఏ. రమేష్ కుమార్, కార్యాలయ సిబ్బంది ,సూర్యాపేట %ంం% కళాబృంద సభ్యులు తన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## వీధి కుక్కల బెడద నుంచి రక్షించండి



సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పార్వతీపురం , జులై 17( నిజం చెపుతాం ప్రతినిధి) :

పార్వతీపురం పట్టణ, గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వృద్ధులు, చిన్నారులు, మహిళలపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడులకు పాల్పడు తున్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు పై దాడులు చేస్తున్నాయి. ప్రతి వార్డ్ లతో పాటుగా పలు చోట్ల వీధి కుక్కలు దాడులకు పాల్పడుతున్నాయి. ప్రతి గ్రామం, పట్టణ లలో వీధి కుక్కల దాడుల్లో పదుల సంఖ్య లో ప్రజలు గాయాల పాలవడంతో గ్రామ స్తులు, పట్టణ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. వీధి కుక్కల గుంపులు ఉన్న ప్రాంతాల వైపుగా వెళ్లాలంటేనే హడలెత్తిపోతున్నారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే బిక్కు బిక్కు మంటూ రావాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. పట్టణ, గ్రామాల్లో సుమారు 500 నుంచి 1000 వీధి కుక్కల వరకు ఉన్నాయని ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయో అని స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వీధి కుక్కలు నుంచి ప్రాణాలు, ప్రమాదాలు జరగక ముందే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పెంచిన సెల్ రీఛార్జ్ సేవలను వెంటనే ఉపహరించుకోవాలి. సిపిఎం.




పోడూరు జులై 17,నిజం న్యూస్ ప్రతినిధి.

పెంచిన సెల్ ఫోన్ నెట్ చార్జీలు వెంటనే ఉపసంహరించుకోవాలని సి పి ఎం పార్టీ పోడూరు శేఖ కార్యదర్శి బొంతు శ్రీను డిమేండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండల కేంద్రంలో సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో బల్లవంతెనవద్ద ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా మండల కార్యదర్శి పిల్లి ప్రసాద్ మా ట్లాడుతూ ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటు పరంచేస్తూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వ సంవస్థలకి పెట్టుబడులు పెట్టకుండా ప్రైవేటు రంగాలకి వేలకోట్లు దారదత్తం చేస్తుందని అన్నారు. వకప్రక్క వంట గ్యాస్,నిత్యావాసరుకులు ధరలు పెంచుతూ గోరుచుట్టుపై రోకలిపోటులాగ సెల్ రీచార్జి ధరలు పెంచిదని తెలిపారు. పెంచిన చార్జీ లు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు లేకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో డి నాగేశ్వరరావు, కే శేషగిరి, జోగి కనకం, జి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## బోరు నుంచి వింత శబ్దాలతో వాయువు



పోడూరు జులై17,నిజం న్యూస్ ప్రతినిధి.పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం ఆచంట పంచాయతీ పరిధి కానుపోతుకుంటలో బండి వెంకటకృష్ణకు చెందిన బోరు పైపు నుంచి మంగళవారం రాత్రి వింత శబ్దాలు వాయువు తో బురద మట్టి గ్యాస్ పైకి రావడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఈ నేపథ్యంలో స్థానికులు వీఆర్వోకు ఫోన్ చేయగా అతను స్థానిక అగ్నిమాపక కేంద్రానికి, ఓ ఎన్ జి సి అధికారులకు సమాచారం అందించడంతో ఆ సమాచారం మేరకు అగ్నిమాపక జిల్లా అధికారి బి శ్రీనివాసరావు, సహాయ అధికారి వైవి జానకిరామ్, ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి తదితరులు సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఆ రాత్రి తాత్కాలికంగా మట్టితో పూడ్చిపెట్టారు. అనంతరం బుధవారం ఉదయం ఓ ఎన్ జి సి అగ్నిమాపక సిబ్బంది మరోసారి పరిశీలించి ఆ పైపు ద్వారా ఇసుక వేసి సగం వరకు పూడిచిపెట్టి అనంతరం బ్యాలెట్ పౌడర్ను తో భూమికి సమాంతరంగా పూడ్చి వేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 200 అడుగుల లోతుకు వెళ్తే గాని నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. బండి వెంకటకృష్ణకు చెందిన బోరు పైపు 180 అడుగుల లోతులో నీరు రావడం జరిగిందని అనంతరం మూడు సంవత్సరాల తర్వాత ఆ బోరు పైపు పని చేయలేదని ఆయన విలేకరులకు వివరించారు. గత 10 ఏళ్ల క్రితం పూడిక పోయిన బోరుబావి నుంచి ఇంత శబ్దాలు బురద మట్టి గ్యాస్ బయటకు రావడంతో స్థానిక విఆర్ఓ కు సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు. కాగా గతంలో కూడా ఇదే ప్రాంతంలో చేతిపంపు నుంచి కొట్టకుండానే నీరు వచ్చేయవని,2019 సంవత్సరంలో ఇదే ప్రాంతానికి చెందిన బండి ఏసు కు చెందిన చేతిపంపు నుంచి మంటలు వ్యాపించడం తో అధికారులు పరిశీలించి భయాందోళన చందవలసిన అవసరం లేదని స్థానికులకు భరోసా ఇవ్వడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## ఈతకు వెళ్లి ముగ్గురు మృతి



మృతుల్లో ఒక బాలిక , ఇద్దరు యువకులు

హైదరాబాద్ నుంచి బంధువుల ఇంటికి వచ్చి క్రషర్ గుంతల్లో ఈతకు వెళ్లిన మృతులు..మృతులు శ్రీపాల్ రెడ్డి(45) , రాజు( 44) ఉషా(11 )గా గుర్తింపు..అశ్వారావుపేట నుండి బొప్పారం గ్రామానికి స్నేహితునితో కలిసి అత్తగారి ఇంటికి వచ్చిన శ్రీపాల్ రెడ్డి...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్తిబాబు



పినపాక జులై 17(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చేరిగిన టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్తిబాబు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్లు మీడియా మిత్రులు సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులను ప్రజలను నిరుద్యోగులను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని వారు పేర్కొన్నారు అంతేకాక ఇచ్చిన 6 గ్యారంటీలు 100 రోజులలో అమలు చేస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను రైతులను నిరుద్యోగ యువతని మోసం చేసిందని ప్రభుత్వంపై వారు నిప్పులు జరిగారు అంతేగాక ఇప్పుడు రేషన్ కార్డు ఉంటేనే రైతు రుణమాఫీ అని ప్రభుత్వం రైతులని మోసం చేస్తుందని వారు పేర్కొన్నారు ప్రభుత్వానికి చిత్తశుద్ధి గనక ఉన్నట్టయితే వెంటనే రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి ఆంక్షలు గాని అడ్డంకులు గాని లేకుండా రుణమాఫీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## తాలి పేరు ప్రాజెక్ట్.. ప్రాంత రైతులకు ఓవరం లాంటిది

**- సాగునీరు విడుదల.. ఎమ్మెల్యే.. తెల్లం**







చర్ల జూలై 17 (నిజం న్యూస్) మండలంలోని పెద్ద మిడిసి లేరు మధ్యతరహా ప్రాజెక్ట్ ఈ ప్రాంత రైతులకు ఓవరం లాంటిదని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం పంట పొలాలకు కుడి ఎడమ కాలువల ద్వారా సాగునీరును విడుదల చేశారు అనంతరం సమావేశంలో మాట్లాడుతూ రైతులకు సాగునీరు చివరి భూముల వరకు ఆటంకం లేకుండా చూడాలని ప్రాజెక్టు అధికారులను కోరారు కుడి ఎడ కాలువల ద్వారా 25 వేల ఎకరాలకుపైగా సాగు నీరును అందించే దిశగా ఈ తాలిపేరు ప్రాజెక్టుఈ ప్రాంత ప్రజలకు కల్పవృక్షం మనీ అన్నారు సతీష్ గడ్ రాష్ట్రంలో కురిసిన వర్షాలకు ప్రాజెక్టు కలకల పొంగి ప్రవహిస్తోందని రైతులు సాగునీరు వృధా చేయకుండా సద్వినియోగపరుచుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తాలి పేరు ప్రాజెక్ట్ ఎస్ఈ వెంకటేశ్వర రెడ్డి ఈ ఈ.రాంప్రసాద్.డిఈ. తిరుపతి .ఇఈలు శ్రీనివాస్ ఉపేందర్ తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు ఎంపీఓ హజరత్ వలి. ప్రజాప్రతినిధులు. వివిధ పార్టీల నాయకులు.ఆయకట్టు రైతులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే.. తెల్లం వెంకట్రావు**



చర్ల జూలై 17 (నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదంటి ఆడపడుచులకు పెండ్లి కానుక గా కళ్యాణ లక్ష్మి రూ 1, లక్ష 1.116 లు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు బుధవారం పంపిణీ చేశారు తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండ్లి కానుకగా వ్యాధి ఇంటి ఆడపడుచులకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందన్నారు ఈ సొమ్మును వృధా చేయకుండా సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోదండ రామయ్య తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు ఎంపీటీసీ మడకం పద్మజ. తదితరులు పాల్గొన్నారు

## రుణమాపి పధకం పై ప్రభుత్వం చేసిన మార్గదర్శకాలు లక్షలాది రైతుల ఆశలపై నీళ్లు చల్లడమే



పినపాక జులై 17(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక రుణమాఫీ పథకం అమలువిషయంలో ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు చూస్తే, రైతుల వలపోతల కంటే వడపోతల పైనే ఎక్కువ దృష్టి పెట్టిందన్నది స్పష్టం.ఎన్నికల సమయంలో ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట. చెప్పేది ఒకటి, చేసేది ఒకటి అనే పద్ధతి చెయ్యి గుర్తు పార్టీకి అలవాటుగా మారింది.డిసెంబర్ 12, 2018 వరకు ముందున్న రైతులకు వర్తించదు అనే నిబంధన అసమంజసం.రైతుకురుణభారం తగ్గించే ప్రయత్నం కన్నా ప్రభుత్వ భారం తగ్గించుకునే ప్రయత్నమేఎక్కువకనపడుతున్నది. ఆహార భద్రత కార్డు,పిఎం కిసాన్ పథకం ప్రామాణికం అని ప్రకటించడం అంటే లక్షలాది రైతుల ఆశలపై నీళ్లు చల్లడమే ఎన్నికలప్పుడు మభ్యపెట్టారు, అధికారం చేజిక్కినాంక ఆంక్షలు పెట్టారు.

# గ్రామాల్లో గుడుంబా ఏరులై పారుతుంది?

**● మద్యం మత్తులో చిత్తవుతున్న.. యువత**

**● ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్న వైనం**

**● పత్తలేని ఎక్సైజ్ శాఖ అధికారులు.?**



చర్ల జూలై 17 (నిజం న్యూస్) మండల పరిధిలోని మారుమూల గ్రామాల్లో గుడుంబా ఏరులై పారుతుంది....గ్రామాల్లో ఎక్కడ చూసినా బెల్ట్ షాపులకు దీటుగా నాటు సార దుకాణాలు కనిపిస్తున్నాయి.పొరుగునున్న ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుండి చర్ల మండలానికి పెద్ద ఎత్తున గుడుంబా తరలివస్తోంది.ఇటు దుమ్ముగూడెంలో గల అచ్చుతాపురం గ్రామాల నుండి మోటారు సైకిళ్లపై వందలాది లీటర్లు కలివేరు దాన వాయపేట బోటి గూడెం తేగడ గొమ్ముగూడెం లింగాపురం కొత్తపల్లి. చర్ల నాయకుల కాలనీ విజయ కాలనీ లక్ష్మీ కాలనీ ప్రాంతాలకు తరలిస్తున్నారు లక్షలాది రూపాయలు పోగేస్తున్నారు.మద్యం మత్తు లో స్థానిక యువకులు తమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు... ఇప్పటికే మండలంలో అనేక కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు లేకపోలేదు. ఇవ్వటికైనా నాటుసారా విక్రయాలను నియంత్రించి తమ కుటుంబాలను కాపాడాలని మహిళలు వేడుకుంటున్నారు.

**● ఎక్సైజ్ అధికారులు ఎక్కడ..?**

గ్రామాల్లో నాటుసారా విక్రయాలు యధేచ్ఛగా సాగుతున్నప్పటికి అధికారులు మాత్రం కానారవడం లేదు...ఎక్కడ చూసినా నాటు సారా దుకాణాలు కనిపిస్తున్నాయి యువత మధ్యాహ్న యువత మద్యానికి అలవాటుపడి రోజంతా కష్టపడిన డబ్బులు నాటు సారా కేంద్రాల పాలవుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అనారోగ్యం పాలై మృత్యువాత పడి ఆ కుటుంబాలు



రోడ్డున పడుతున్నాయి. మండలంలో నాటు సారా కారణంగా అనారోగ్యం పాలై మృతి చెందిన వారు ఉన్నారు నాటుసార అరికట్టాల్సిన ఎక్సేంజ్ అధికారులు ఎక్కడా కనిపించడం లేదని పలు గ్రామాల మహిళల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సేంజ్ అధికారులు స్పందించి నాటు సారాన్ని అరికట్టాలని నాటు సారా బారిన పడుతున్న కుటుంబాలు వేడుకుంటున్నారు

## పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

జూలై 17 ( నిజం చెపుతాం న్యూస్): వైరా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నాయుడు సత్యనారాయణ పదవి బాధ్యతల మహోత్సవం కార్యక్రమంలో వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గా ప్రసాద్ మర్యాదపూర్వంగా కలసి పదవీ బాధ్యతలు స్వీకరించిన నాయుడు సత్యనారాయణ గారిని పుష్పాగుచం ఇచ్చి శాలువాతో కప్పి సత్కరించి నారు వారితో పాటు వైరా సహకార సంఘం అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్,వైరా పురపాలక సంఘం అధ్యక్షుడు సూతకాని జైపాల్,వైరా,కొణిజర్ల, ఏన్కూర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి,వడ్డే నారాయణరావు,స్వర్ణ నరేందర్,వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదునూరి సీతారాములు,రాష్ట్ర కిసాన్ ఖేతు మజ్దూర్ ఉపాధ్యక్షులు



దాసరి దానియేలు,కొప్పు రావూరి శబరి,పమ్మి అశోక్,రాంపూడి రోషయ్య,బొళ్ళ గంగారావు,పల్లపు కొండలు, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి ఎస్.ఐ. గా బాధ్యతలుచేపట్టిన పి.సురేష్.



టేకులపల్లి జూలై 17(నిజం చెబుతాం న్యూస్): ఖమ్మం కమిషనర్ రేట్ పరిధిలో పని చేస్తూ బదిలీపై టేకులపల్లి వచ్చిన పోగుల సురేష్ ఎస్.ఐ గా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ పని చేసిన ఎస్.ఐ. ఎస్ కె సైదా రహుఫ్ కొత్తగూడెం జిల్లా ఎస్ పి.కార్యాలయానికి వీఆర్ కు బదిలీ పై వెళ్లారు.వచ్చిన ఆరు నెలలకే ఎస్సై బదిలీ కావడం విశేషం. టేకులపల్లి పోలీస్ స్టేషన్ లోబాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ. పోగుల సురేష్ విలేకరులతో మాట్లాడారు. మారినటువంటి చట్టాలకు వ్యతిరేకంగా ఎవరైనా కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ,ఎంతటి వారైనా చట్ట పరిధిలో కి ఉపేక్షించేది లేదని, ముఖ్యంగా యూత్ గంజాయి తదితర వాటికి బానిసలు అయితే, గంజాయికి బానిసై అనేక సమస్యల బారిన పడుతున్నారని ,ఎటువంటి సమాచారానైనా పోలీసులకి డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ గంజాయి , డ్రగ్స్ నిర్మూలనకు బాధ్యతగా స్వీకరించి పూర్తిగా నిర్వీర్యం చేయడానికి పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బాధితుడికి తిరిగి అప్పగించిన ఎస్ ఐ మధుబాబు

బోనకల్ : జూలై 17 నిజం చెపుతాం మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నల్లల దొరబాబు అనే వ్యక్తి గత పది రోజుల క్రితం వివో వై 200 అనే మోడల్ గల సెల్ ఫోన్ ను ద్విచక్ర వాహనంపై వెళ్తూ పోగొట్టుకోగా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగినది. పోలీస్ పోర్టల్ సిఐ ఈయర్ మొబైల్ ట్రేసింగ్ యాప్ ద్వారా బాధితుడి సెల్ ఫోన్ ట్రెస్ చేసి బుధవారం బోనకల్ ఎస్ఐ మధుబాబు చేతుల మీదుగా బాధితుడికి అందజేయడం జరిగినది. తను. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐఈఆర్ యాప్ ద్వారా పోగొట్టుకున్న లేక దొంగలించిన సెల్ ఫోన్లను ట్రేస్ చేసి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఆన్లైన్ ద్వారా చలానా రూపంలో చెల్లించి ఆ రసీదుతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా వారి సెల్ ఫోన్ లను ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. తను పోగొట్టుకున్న సెల్ ఫోన్ తిరిగి తనకు దక్కటంతో బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, కంప్యూటర్ ఆపరేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## లంకసాగర్ కుడికాలువ పూడిక తీత పనులు పరిశీలించిన దయానంద్



పెనుబల్లి, జులై 15(నిజం చెపుతాం )పెనుబల్లి మండలం మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయినా లంకా సాగర్ ప్రాజెక్ట్ కుడికాలువ పూడిక తీసే కార్యక్రమాన్ని బుదవారం రైతుల తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రారంభించారు,ఈ ప్రాజెస్ట్ కింద పెనుబల్లి, వెంసూరు మండలాల రైతులు వరి సాగు చేస్తున్నారు, రైతులు వరి నాట్లకు ముందు కాలువ పూడికతీత పనుల గురించినాయకులు డాక్టర్ దయానంద్ దృష్టికి తేవడం జరిగింది, దయానంద్ రైతుల అవసరాన్ని గమనించిరైతులకు హామీఇచ్చారు, ఈ మేరకుకాలువ పూడికతీత కార్యక్రమాన్ని రైతులతో కలిసి ప్రారంభించారు, ఈసందర్భంగా దయానంద్ మాట్లాడుతూ కొండ్రుపాడు దారావారి చెరువు నుండి లంకాసాగర్ తూము వరకు నీటి కాలువ పూడిక జరుగుతుంది అని రైతులకు తెలిపారు, రైతుల పంట పొలాలు కోసం అడిగిన వెంటనే పూడిక తీత కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు పెనుబల్లి, వేంసూరు మండలాల రైతులు ఆనందం వ్యక్తంచేస్తూ డాక్టర్ మట్టా దయానంద్ కి,రైతు పక్షపాతీ అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియసేసారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ మండల నాయకులువంకాయల పాటి వెంకటేశ్వరావు,చీకటి రామారావు, గూడూరు మాధవరెడ్డి,రాజబోయిన కోటేశ్వరావు, పసుమర్తి విశ్వనాథ్, పొట్లపల్లి వెంకటేశ్వరావు, వంగా దామోదరరావుతదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి

నిజం న్యూస్ రేవల్లి మండలం జులై 17 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు చేస్తామన్న రైతు రుణమాఫీ షరతులతో కూడిన రుణమాఫీ చేస్తున్నారు ఇది రైతులకు మోసపూరితమైన రుణమాఫీగా ఉందని ఎద్దేవా చేశారు 2018 డిసెంబర్ నుండి అంటే చాలామంది రైతులు నష్టపోయే అవకాశం ఉంది అని అన్నారు ఇప్పటికే రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తుంటే రేవంత్ రెడ్డి రైతు నోట్లో మట్టి కొట్టినట్లు అయింది అని అన్నారు రుణమాఫీ జీవోను మరొకసారి పున పరిశీలించి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేయాలి అని డిమాండ్ చేశారు లేనియెడల రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు ఇచ్చిన హామీ ప్రకారమే ఎలాంటి షరతులు లేకుండా అర్హత కలిగినటువంటి రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేసి తీరాలని మిద్దె



మహేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రేవల్లి మండలం లోని కుంటి మధు, హుస్సేన్, దేవేందర్ పాల్గొన్నారు.

## లక్ష్మిపురం రోడ్డును బాగు చేసిన ఎంపీడీవో దేవ వర కుమార్







కరకగూడెం, జూలై 17(నిజం న్యూస్): కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ప్రధాన రహదారి చినుకు పడితే చిత్తడే, లక్ష్మీపురం రోడ్డును బాగు చేసే వారెవరు అనే శీర్షిక సోమవారం ప్రచురించడంతో స్పందించిన ఎంపీడీవో దేవ వర కుమార్, కార్యదర్శి శ్రీజ, స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, బుధవారం గ్రావెల్ పోసి ప్రజలకు రోడ్డును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దేవ వర కుమార్, స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, కార్యదర్శి శ్రీజ మాట్లాడుతూ. సమస్యను తమ దృష్టికి తీసుకొచ్చిన పత్రిక సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని వారన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయడమే తమ బాధ్యత అని వారన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామపంచాయతీ లోని అన్ని గ్రామాలలో ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని బ్లీచింగ్ క్లోరినేషన్ పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు. ప్రజల దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యను పరిష్కరించిన మనం తెలుగు దినపత్రికకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోహన్ బాబు, కార్యదర్శి శ్రీజ, కారోబార్ ఉప్పలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


## వనపర్తి పట్టణంలో చందనా బ్రదర్స్ షాపింగ్ మాల్ను ప్రారంభించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి

నిజాం న్యూస్ రేవల్లి మండలం జులై 17 బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ గారు చైతన్య వైష్ణవి హీరోయిన్ గారు అదే విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాఖాపూర్ వై మాజీ సర్పంచ్ మేకల రవికుమార్ యాదవ్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## నిజామాబాద్ జిల్లాలో అక్రమ పెన్షన్లు కట్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లాలో గవర్నమెంట్ ఉద్యోగం చేసి రిటైర్ అయి ఆ పెన్షన్ తో పాటు అసరా పెన్షన్ కూడా తీసుకుంటున్నట్లు 410 మందిని అధికారులు గుర్తించారు. వీరికి ఆగస్టు నెల నుంచి అసర పెన్షన్ నిలిపివేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఇప్పటి వరకూ వారు రూ. 2.68 కోట్లు అందుకున్నట్లు వారు వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం వారికి పెన్షన్ రికవరీ నోటీసులు జారీ చేయడం లేదని అధికారులు తెలిపారు.



## ప్రత్యేకంగా బ్లూ కోర్ట్ పెట్రో కార్ సిబ్బందికి మొబైల్ నెంబర్ల కేటాయింపు

**- గోదావరిఖని ఏసిపి రమేష్**



రామగుండం జూలై 17, నిజం చెపుతాం.ఈరోజు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ మరియు పెట్రో కార్ డ్యూటీ చేస్తున్న సిబ్బందికి పర్మినెంట్గా మొబైల్ నెంబర్లు ఉండాలని ఉద్దేశంతో ..సిపి సర్, డిసిపి పెద్దపల్లి మెడం ఆదేశాలతో గోదావరిఖని ఏసీపీ రమేష్ ఆధ్వర్యంలో.. ప్రత్యేకంగా మొబైల్ నంబర్స్ కేటాయించడం జరిగింది. ఈ ఫోన్ నెంబర్లతో డ్యూటీలో ఏ సిబ్బంది ఉన్న ఈ ఫోన్ నెంబర్స్ అట్టి బ్లూ కోర్స్ కు, పెట్రో కార్ సిబ్బదికి పర్మినెంట్ గా ఉంటాయి. ఇది ప్రజలు గమనించాలి.బీ సీ 1:9959822621బీ సీ 2:9676942622బీసీ 3 :9032942623 పాట్రో కార్:6309242624అదేవిధంగా ఈరోజు బ్లూ కోర్టు సిబ్బందికి నైట్ టైం లో గస్తీ నిర్వహిస్తున్నప్పుడు చీకటి ప్రదేశంలో కూడా.. బస్తీ నిర్వహించే విధంగా వారికి టార్చిలైట్లు ఇవ్వడం జరిగింది.రాత్రి వేళలో.. తిరుగుతున్నప్పుడు లాటీలు కూడా క్యారీ చేయాలని ఏసిపి సూచించడం జరిగింది.ఈ వర్షాకాలంలో సిబ్బంది యొక్క మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు డయల్:100 ఫోన్లు వర్షానికి పాడవకుండా సిబ్బందికి బ్యాగులు కూడా ఇవ్వడం జరిగినది.ఇట్టి సంబంధిత వస్తువులను జాగ్రత్తగా ఉపయోగించుకుంటూ.. ప్రజలకు మరింత సేవ మరియు సెక్యూరిటీ కల్పిస్తూ.. డ్యూటీ నిర్వహించాలని ఏసిపి గ్లూకోస్ సిబ్బందికి పెట్రో కార్ సిబ్బందికి మరియు వన్ టౌన్ పోలీస్ అధికారులు అందరికీ సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.ఇంద్రసేనారెడ్డి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గోదావరిఖని. ప్రకటనలో తెలియజేశారు.

## నూతనంగా వచ్చిన ఎన్ టి పి సి ఎస్ ఐ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



రామగుండం జూలై 17, నిజం చెపుతా%శీ% రామగుండం పారిశ్రామిక కేంద్రంలో..తేదీ: 16-7-23 రోజున ఎన్టీపీసీ కొత్తగా వచ్చినటువంటి ఎస్ఐ సతీష్ ని ఎన్టీపీసీ కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో.. మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనుకొండ నరసింహారెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు బోడిగె భరత్ గౌడ్, 3వ డివిజన్ అధ్యక్షులు లంబు కిషన్ రెడ్డి, ఎన్టిపిసి పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు లింగమూర్తి, సంపత్ రావు కలవడం జరిగినది.

## బాధ్యతలు స్వీకరించిన రామగుండం ఎస్సై సమ్మయ్య



రామగుండం జులై 17, నిజం చెపుతాం.పెద్దపల్లి జిల్లా: రామగుండం పోలీస్ స్టేషన్ ఎస్ ఐగా సమ్మయ్య బాధ్యతలు స్వీకరించారు. గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన సమ్మయ్య రామగుండం పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా ..ఇక్కడ పనిచేసిన సతీష్ ఎన్ టీ పి సి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై సమ్మయ్య మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి తమ ఫిర్యాదును ఇవ్వవచ్చు అని ఒక ప్రకటనలో తెలిపారు

## బురధమైన కాలనీ రోడ్డు..

**- నిరసన వ్యక్తం చేస్తున్న కాలనీ వాసులు..**



చెన్నరావుపేట రిపోర్టర్ జూలై 17(నిజం న్యూస్ )చెన్నరావుపేట మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మామిండ్ల పెల్లి లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్లన్నీ బురధమై కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు..ప్రభుత్వాలు మారినా మా రోడ్లు మాత్రం బురధమయమై ఉంటున్నాయని ఈ ప్రభుత్వం లో అయిన రోడ్లు నిర్మాణం చేపట్టలని వారు కోరారు .ప్రభుత్వ అధికారులు స్పందించక పోతే మా కాలనీ వాసులు ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు.నిరసన వ్యక్తం చేసిన వారిలో మేడి రమేష్ మహేందర్ సాంబారెడ్డి మల్లాడి వీరా రెడ్డి ఐలయ్య మహిళలు ఉన్నారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి






**- గూడూరు సీఐ బాబురావు ఎస్సై నాగేష్**

**- వ్యాపారస్తులు డ్రైనేజ్కాలువపై నిర్మించిన రేకుల షెడ్లు నేమ్ బోర్డులు తొలగింపు కు కసరత్తు ప్రారంభం**

**- పలువురుదుకాణాయజమానులకు నోటీసులు జారీ**

**- జాతీయ రహదారిపై బారికేట్లు ఏర్పాటు**

గూడూరు ప్రతినిధి జులై 17 (నిజం చెబుతాం)గూడూరులో రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని గూడూరు సీఐ బాబురావు సూచించారు. గూడూరు మహబూబాబాద్, గూడూరు- నర్సంపేట 365 జాతీయ రహదారిపై బుధవారం గూడూరు పోలీసులు బారికేట్లను ఏర్పాటు చేశారు. పలుదుకాణాలయజమానులకు నోటీసులు అందజేశారు ఈ సందర్భంగా గూడూరు సిఐ బాబురావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలన్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా డ్రైనేజ్ కాలువలపై నిర్మించిన రేకుల షెడ్లు, నేమ్ బోర్డులను తొలగించాలని తెలిపారు. ఇప్పటికే పలు దుకాణాల యజమానులకు చెప్పడంతోపాటు నోటీసులు కూడా జారీ చేసినట్లు స్పష్టం చేశారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులపై చర్యలు తీసుకోవడం తప్పదన్నారు. రద్దీగా ఉండే ప్రాంతాలను గుర్తించి బారికేట్లను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న నేపథ్యంలో ముందస్తుగా ఈ చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా, సురక్షిత ప్రయాణం జరిగేందుకు గూడూరు ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## బీసీల సమగ్ర కుల గణన యాత్రను విజయవంతం చేద్దాం

**- నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 17(నిజం న్యూస్ )రాష్ట్రంలో సమగ్ర కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచే వరకు ఉద్యమం కొనసాగుతుందని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ దేగల శ్రీనివాస్ అన్నారు.. బుధవారం నర్సంపేట పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి సభలో సమగ్ర కులగన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతానికి బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని గుర్తు చేయడానికి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 17 రోజులపాటు చేపట్టిన సమగ్ర కుల గణన యాత్రలో భాగంగా ఈనెల 18న వరంగల్ హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో సమగ్ర కుల గణన యాత్ర సభ నిర్వహించడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సభకు వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన వారు కులాలకు అతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కుల గణన సాధన యాత్ర సభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చెన్నూరి రవి ఓడపల్లి రమేష్ బేతి భాస్కర్, శీరంశెట్టి రాజేందర్, మద్రి క్రాంతి, బ్రహ్మాచారి, యాట మోహన్, నీల సుధాకర్, కొలిపాక సుధాకర్, గొర్రె వినయ్ తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ



తొర్రూర్ జులై 17(నిజం న్యూస్) తొర్రూర్ మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా మొహరం పండుగను ముస్లిం సోదరులు నిర్వహించడం జరిగింది. పట్టణ కేంద్రంలోనీ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం పక్కన ఉన్నటువంటి పీరిల దేవాలయంలో మరియు మండలంలోని గుర్తూరు గ్రామంలోనీ స్థానిక పీర్ల దేవాలయంలో పీరీలను ఘనంగా ముస్తాబు చేసి డప్పు సప్పులతో పురవీధులలో పీరిలను ఊరేగింపు నిర్వహిస్తూ ఘనంగా మొరం పండుగను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మహమ్మద్ షబ్బీర్ అలీ, మహమ్మద్ జలీల్, మహమ్మద్ అమీర్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యతకు పీర్ల పండగ చిహ్నమని తెలుపుతూ ఇరు తెలుగు రాష్ట్రాలతో పాట ప్రపంచం మొత్తం మొహరం పండుగను ఘనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొంటూ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ముస్లింలకు మొహరం పండుగ నుండే నూతన సంవత్సరం మొదలవుతుందని నేల వంక కనిపించిన రోజు నుండి పది రోజుల వరకు మొహరం పండుగను నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగానే పిరిలను ముస్తాబు చేసి పట్టణ కేంద్రంలోని పురవీధులల్లో డప్పు చప్పులతో ఊరేగింపు చేస్తూ హిందూ,ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఈ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందనీ ఊరేగింపు చేస్తున్న సమయంలో గత సంవత్సరంలో భక్తులు తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు పిరిలకు దట్టీలు, కొబ్బరి కుడకలు, పూలమాలలు వేసి తమ మొక్కుల్ని తీర్చుకుంటారని పదవరోజు రాత్రి 11-30 ప్రాంతంలో మొహరం పండుగను ముగింపు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొహరం పండుగను గుర్తించి ప్రభుత్వం నుండి నిధులను కేటాయించి ముస్లిం సోదరులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గుర్తురు గ్రామంలో మొహరం సందర్భంగా స్థానికులు వేసిన వేషధారణ పలువురు చూపరులకు ఆనందాన్ని ఇచ్చింది.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇస్లాం స్వామి గౌడ్ సింగారం రాజు సింగర్ కిరణ్ పంజాల రాజు జంపాల సందీప్ పూస ఐలయ్య పెండోట కిషన్ మహమ్మద్ రియాజ్ ముత్యం రాజు ఎండి. యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.


## గోపాలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్**




తొర్రూర్ జులై 17(నిజం న్యూస్) గోపాలగిరి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే న మామిడాల యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ పార్టీ ఇంచార్జి అయిన హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారము తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ ముఖ్య అతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికై ప్రయత్నిస్తానని గ్రామ కార్యకర్తలతో ప్రజలతో అన్నారు సమస్యలు ఉన్న దగ్గరికి వెళ్లి అట్టే ప్రదేశాలను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపాటి అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మణ్ కార్యకర్తలు యనమల శ్రీనివాసులు అంజయ్య ధర్మారపు మహేందర్ శ్రీనివాసరావు యాకయ్య అశోక్ కుమార్ యాకసములు చింతకుంట్ల కార్తీక్ దర్గయ్య బిక్షపతి ధర్మారపు నరసయ్య యాకయ్య ఎల్లయ్య దయాకర్ మచ్చ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా.. వర్షం కురియడంతో సింగరేణి ఓసీలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం



రామగుండం జూలై 17, నిజం చెపుతాం.పెద్దపల్లి జిల్లా: రామగుండం సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ గనుల్లో.. ఏకధాటిగా వర్షం కురవడంతో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తూనే ఉంది .దీంతో ఓసి ప్రాజెక్టులలో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. భారీ యంత్రాలు సైతం బురద రోడ్ల వల్ల స్తంభించిపోయాయి. ఒకరోజు నాలుగు ఓపెన్ కాస్ట్ గనులలో సుమారు 85 వేల, టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం ఏర్పడింది. వర్షం తగ్గితేనే తిరిగి బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కానుంది. దాదాపు అన్ని సింగరేణి ఏరియాలలో వర్షం భారీగా కొరయడంతో బొగ్గు ఉత్పత్తి కి చాలా ఆటంకం ఏర్పడింది. దీనితో సింగరేణికి చాలా నష్టం వస్తుందని అధికారులు అంటున్నారు.

## జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం



వెంకటాపురం (నూగూరు) జులై/17 ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా భద్రాచలం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి 20 యూనిట్ల రక్తం ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకటాపురం వైస్ ఎంపీపీ మరియు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ పాల్గొని రక్త దానం చేసిన వారందరికీ సర్టిఫికెట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. జన్మదిన సందర్భంగా చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ ఉపాధ్యక్షుడు చిడెం సాయి తేజ పెరకవీధి యూత్ రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ రావుల నాని గుండుమల మధు శ్రీనాథ్ చిట్టెం టాకయ్య చిడెం ముత్తయ్య సొసైటి మెంబర్ బత్తుల రేణుకా మాజీ సర్పంచ్ దేవరకొండ ధనలక్ష్మి పల్నాటి ప్రవీణ్ చిట్టెం సాయి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**- రూ 24,670 నగదు, 04 మొబైల్స్ స్వాధీనం**



రామగుండం జులై 17, నిజం చెపుతాం. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్, రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ఇంద్రనగర్ లోని ,ఒక ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ లు రవి ప్రసాద్,రాజేష్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఏలీయా, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 04 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన వారి వద్ద నుండి రూ.24,670 నగదు, 04 మొబైల్స్ లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

**పట్టుపడిన వారి వివరాలు..**


1.మాచర్ల రాజేష్ ,తండ్రి పేరు గంగారాం. ఇంద్రనగర్. రామగుండం
2.పోముల కృష్ణ, తండ్రి పేరు ,మొండయ్య. మార్కెండేయ కాలనీ, గోదావరిఖని.
3.కాంపెల్లి నదు తండ్రి పేరు లింగయ్య. ఆదివారంపేట, రామగిరి మండలం.
4.వొదనపల్లి రాంమోహన్ రావు, తండ్రి పేరు ,సుదర్శన%శీ%,గౌతమీ నగర్, ఏన్టీపీసీ.

## దళిత గిరిజనుల ఉద్యమాలకు స్ఫూర్తి ఆదర్శ ఉపాధ్యాయులు గుగులోత్ కిషన్ నాయక్



కురవి,నిజంచెపుతాం,జూలై, 17: మహబూబాద్ లో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ ఉపాధ్యాయులు గూగులోత్ కిషన్ నాయక్ కి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,వెంకన్న,హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ...ఇటీవల పదవి విరమణ పొందిన కిషన్ నాయక్, ఒకవైపు ఉపాధ్యాయులుగా,అనేక సేవలు చేస్తూ,మరోవైపు దళిత గిరిజన బడుగు నిరుపేద వర్గాల చైతన్యం కోసం వారికి చైతన్య నిస్తు పేదల పక్షపాతి కిషన్ నాయక్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ కిషన్ నాయక్,భానుతు సీతారాం నాయక్,రెడ్యానాయక్,ఆదివాసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి మూతి బద్రి, జిల్లా కార్యదర్శి గట్టి శీను,న్యాయవాది వాసం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకు మేనేజర్ పై కేసు




నిజమాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17, (నిజం చెబుతాం):-బ్యాంక్ మేనేజర్ పరారైన ఘటన నిజామాబాద్లో చోటుచేసుకుంది. పట్టణంలోని ఆర్.ఆర్ చౌరస్తాలో ఉన్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ అజయ్పై 4వ టౌన్ పోలీసులు చోరీ కేసు నమోదు చేశారు. రాకేశ్ అనే వ్యక్తికి సంబందించిన రూ.20లక్షల చెక్కులను అజయ్ తన ఖాతాలో వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కాగా నిందితుడు అజయ్ పరారీలో ఉన్నట్లు వెల్లడించారు.

## ప్రత్యేక అధికారుల"చెత్త"పాలన.!



పటాన్ చెరు జులై 17 (నిజం చెపుతాం) ఇస్నాపూర్ గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోయి కాలనీలలో దుర్గంధం వెదజల్లుతుంది.ప్రస్తుతం వర్షాకాల సీజన్ నడుస్తుండడంతో ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోతుండడంతో దోమలు,ఈగల బెడద విపరీతంగా ఉందని కాలనీలోని ప్రజలు నెత్తినోరు బాదుకుంటున్నారు.ఈ అపరిశుభ్రత వల్ల ఇస్నాపూర్ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పరిశు భ్రంగా ఉంచాల్సిన గ్రామ కాలనీలను గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యం వల్ల గ్రామంలో పారిశు ధ్యం పడకేసింది అంటూ గ్రామ ప్రజలు మాట్లాడుకుంటున్నారు. అపరిశుభ్రత కారణంగా ఈ ప్రాంతంలో వీధి కుక్కల బెడద విపరీతంగా ఉంది. వీధి కుక్కల వల్ల మరో ప్రమాదం జరగక ముందే అధికారులు మేల్కోవాల్సిన అవసరం ఎంతో ఉంది.ఇక్కడ కనిపిస్తున్నా చిత్రాలు ఇస్నాపూర్ గ్రామ ప్రధాన కూడళ్ల లోనివి మచ్చుకు కొన్ని మాత్రమే.!

## కండరక్షిణిత,వెన్నుముక బాధితులకు 15 వేల పెన్షన్ ఇవ్వాలి







పటాన్ చెరు జూలై 17 (నిజం చెపుతాం) తెలంగాణ,మస్కులర్ డిస్ట్రోఫీ,అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ డిమాండ్.తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర వైకల్యంతో బాధపడుతున్న కండర క్షీణిత వ్యాధి బాధితులకు,వెన్నెముక బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం 15వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు టి.ఎం.డి.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడపతి రవికుమార్ డిమాండ్ చేశారు.బుధవారం నాడు పటాన్చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ గ్రామం నందిగామ రోడ్డు లోగల రామాలయం ఆవరణ లో కండర,క్షిణిత,వ్యాధి,బాధితుల సంఘం ఆధ్వర్యంలో 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం ప్రత్యేక సదుపాయాల్లో భాగంగా తీవ్రవైకల్యం కలిగిన దివ్యాంగులకు,కండర క్షిణిత,వెన్నుముక్క బాధితులకు అధిక మద్దతుగా రూ.15 వేల పెన్షన్ సాధిద్దాం అనే అంశం పైన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తీవ్ర వైకల్యం కలిగిన దివ్యాంగులు,కండర క్షీణత,వెన్నుముక బాధితుల జీవితాలు క్షణం ఒక యుగంగా సాగుతూ నిత్యం నరకయాతన అనుభవిస్తూ ఇతరులపై ఆధారపడి జీవించే దుస్థితి ఉందని విచారం వ్యక్తం చేశారు.తమ పని తాము చేసుకోలేని పరిస్థితి,కాలకృత్యాలు తీర్చుకోలేని దీనస్థితి తినలేని,పడుకోలేని చీమలుకుట్టినా వాటి నుండి రక్షణ పొందలేని అయోమయ పరిస్థితి అని అన్నారు.నాలుగు గోడల మధ్య జీవచ్ఛావాలుగా గడుపుతున్న జీవనశైలి మాది అంటూ విచారం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలకి ఎలాగైతే సేవలు చేయాలో అలా వయసు మీద పడినా మా కన్న తల్లిదండ్రులు మాకు సేవ చేయవలసిన దయానియస్థితి మాది అన్నారు.అలాంటి దుర్భరమైన జీవితం మాది అంటూ తమ బాధను వ్యక్తపరిచారు. మా కోసం మేము అనే నినాదంతో కదిలి ప్రత్యేక సదుపాయాలే సాధన లక్ష్యంగా గత తొమ్మిది సంవత్సరాలుగా బి.ఆర్.ఎస్ ప్రభుత్వంతో టీ.యం.డి.ఏ రాష్ట్రా కార్యవర్గం,వివిధ జిల్లాల కో-ఆర్డినేటర్లు ఎన్నో ప్రయత్నాలు చేశామన్నారు. అంతేకాకుండా పలుమార్లు జిల్లా రాష్ట్రస్థాయి అధికారులను, మంత్రులను కలిసినా ప్రత్యేక సదుపాయాల్లో భాగంగా పెన్షన్ పెంపుదల,కేర్ టేకర్ అలవెన్సుల వంటి సదుపాయాలను సాధించుకోలేకపోయామన్నారు.ప్రస్తుతం పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తోనైనా తమ డిమాండ్లను సాధించుకోవాలని తమ ప్రయత్నం అని అన్నారు. ఈరోజు తొలి ఏకాదశి పండగ కానీ మాకు పెన్షన్లు పెరిగిన రోజే నిజమైన పండుగగా భావిస్తామనీ అన్నారు.పక్క రాష్ట్రం ఆంధ్రలో ఇక్కడి కన్నా ఆదాయం తక్కువ, జనాభా ఎక్కువ ఉన్నా ఆ రాష్ట్రం లో నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం మొదటి వాగ్దానంలోనే సామాజిక పెన్షన్లు పెంచి ఇస్తున్నారని గుర్తు చేశారు. మన తెలంగాణ రాష్ట్రంలో తక్కువ జనాభా ఉన్నా దివ్యాంగ బాధితులకు పెన్షన్లు పెంచి ఇవ్వడం సాధ్యమే కాదా అని ప్రశ్నించారు.తీవ్ర వైకల్యంతో బాధపడుతున్న మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఆగస్టు 2024 ఆగస్టు నెల నుంచి మాకు పెన్షన్లను పెంచాలని కోరుతున్నామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా 2024 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామన్నారు.అందులో భాగంగా తక్షణమే పక్క రాష్ట్రంలో ఇస్తున్న పెన్షన్ల కన్న ఎక్కువ ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్,యువ చైతన్య ఇస్నాపూర్ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు కంచిగారి మహేష్, కార్యదర్శి కంజర్ల జ్యోతి,సలహాదారులు కంచిగారి శ్రీనివాస్, సాయిలు,బుజ్జి మహేష్,దివ్యాంగులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తున్న మాడ్గుల తాసిల్దార్ సునీల్



మాడ్గుల జులై 17 ( నిజం చెపుతాం):మాడ్గుల మండల తాసిల్దారుగా సునీల్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రైతుల సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలో నైనా రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి మండల స్థాయిలో పరిష్కారం అయ్యే వాటికి తక్షణమే పరిష్కరించి జిల్లాస్థాయిలో పరిష్కారమయ్యే భూ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చదువుకునే విద్యార్థులకు కుల,ఆదాయం ధ్రువీకరణ పత్రాలకు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న మరుక్షణమే కుల,ఆదాయ, ఓబిసి ధ్రువపత్రాలను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో మీసేవ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా సేవల అందించాలని మీసేవ నిర్వాహకులకు సూచించినట్టు తెలిపారు.మండలంలో అక్రమంగా ఇసుక,నల్లమట్టి, ఎర్రమట్టి,రేషన్ బియ్యం తరలిస్తే సంబంధిత అధికారులకు వారిపై ఫిర్యాదు చేసి తక్షణమే చర్య తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.తాసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు.మండలంలో కొంతమంది నాయకులకు తాసిల్దార్ సునీల్ అంటే గిట్టకపోవచ్చు కానీ ప్రజల సమస్యలను పరిష్కరించే మండలానికి ఏకైక తాసిల్దార్ సునీల్ అని మండలంలో అక్కడక్కడ మండల ప్రజల నుండి వారి మన్ననలు పొందుతున్నట్టు సమాచారం. ఇలాంటి తాసిల్దార్ మాడ్గుల మండలం ఏర్పడిన అప్పటి నుండి ఇప్పటివరకు మండలంలో ఉత్తమ సేవలు అందించిన తాసిల్దార్ గా సునీల్ అని చెప్పుకోవచ్చని మండల ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నట్టు విశ్వాసనియ సమాచారం.విధి నిర్వహణలో ఎక్కడ నిర్లక్ష్యం వహించకుండ మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు రాబోయే రోజులలో ఉన్నత స్థాయి ఉద్యోగం సాధించి ఎక్కడ విధులు నిర్వహించిన మంచి గుర్తింపు పొందిన ఉద్యోగిగా పేరు తెచ్చుకోవాలని మండల ప్రజలు అంటున్నారు.

## ప్రోటోకాల్ రగడ

- టిఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం.
- ఎమ్మెల్యేకు జరిగిన ప్రోటోకాల్ రగడ నియోజకవర్గ ప్రజలకు అవమానం.
- గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో పోలీసులతో పాలన కొనసాగించారు.
- సొంత పార్టీ ఎమ్మెల్యేకు అవమానం జరిగితే టిఆర్ఎస్ పార్టీ నాయకుల జాడలేదు.
- ఎమ్మెల్యే తీరు పైన చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ఫైర్.



మహేశ్వరం, జూలై 17 నిజం, న్యూస్ ప్రతినిధి:గత టిఆర్ఎస్ దారిలోనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పయనిస్తుందని, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గతంలో పోలీసులతో పాలనను కొనసాగించారని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని తన చాంబర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో తుక్కుగూడలో జరిగిన వివిధ అభివృద్ధి పనులలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి వ్యవహరించిన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. నేనెప్పుడూ తన సొంత లాభం కోసం పాకులాడలేదని అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధుల కోసం కొట్లాడటం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో ఆమె వ్యవహరించిన తీరు కు నేడు ఆమెకు ప్రతిఫలం లభిస్తుందని ఆయన సమాధానం ఇచ్చారు. తుక్కుగూడలో ఏ ఒక్క కార్యక్రమం ఉన్న పోలీసులతో నిర్బంధించి అరెస్టులను చేయించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నేను తుక్కుగూడ మున్సిపాలిటీకి ఒక చైర్మన్ అని చూడకుండా ఒక ప్రోటోకాల్ పాటించకుండా ఎన్నో అవమానాలకు గురి చేశారని ఆయన ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల అప్పుడే రాజకీయాలు ఉంటాయని, ఎన్నికల తర్వాత రాజకీయాలకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు. ఆర్కే పురంలో ఎమ్మెల్యేకు జరిగిన అవమానం నియోజకవర్గం ప్రజలకు జరిగిన అవమానంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని తుక్కుగూడలో ఎన్నికల సమయంలో ఎక్కడ పడితే అక్కడ శిలాపలకాలను వేయడం జరిగిందని వాటన్నింటికీ నిధులను తీసుకొచ్చి అభివృద్ధి చేసే బాధ్యత ఎమ్మెల్యే దేనని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే ప్రవర్తన నచ్చక మహేశ్వరం, తుక్కుగూడ, బడంగ్పేట్, మీర్పేట్ ల లో ఎంతో మంది టిఆర్ఎస్ నాయకులు తన పదవులకు రాజీనామాలు చేసి ఇతర పార్టీలోకి చేరడం జరిగిందని ఆయన అన్నారు. తుక్కుగూడ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఎన్నో ప్లాట్లను కబ్జాలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వారందరినీ వెనకేసుకొస్తుందని ఆయన చెప్పారు. నేను మున్సిపాలిటీ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని అందులో ఎటువంటి రాజకీయాలు చేయలేదని ఆయన తెలిపారు. సొంత పార్టీ ఎమ్మెల్యేకు అవమానం జరిగితే తుక్కుగూడ లో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకుల జాడలేదని ఆయన ఎద్దేవా చేశారు. ఒక ఎమ్మెల్యేగా నియోజకవర్గం అభివృద్ధికి నిధులు తెచ్చి తుక్కుగూడ ను అభివృద్ధి పథంలో నడిపిస్తే స్వాగతిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రాజకీయాలకు స్వస్తి పలికి తుక్కుగూడ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోధ యాదగిరిరెడ్డి, జాపాల భావన సుధాకర్, ఎరుకల శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం పండుగ వేడుకలు

చేవెళ్ల, జూలై 17 (నిజం న్యూస్) : చేవెళ్ల మండలంలోని కౌకుంట్ల, అంతారం తదితర గ్రామాల్లో పీర్ల పండుగ వారం రోజులపాటు కొనసాగింది. హిందూ, ముస్లిం తేడాలేకుండా అందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకొన్నారు. వారం రోజులుగా ఆయా గ్రామాల్లోని మసీదులో, పీర్లచావిడీల్లో కొలువుదీరిన పీర్లకు పూజలు చేస్తూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రాత్రివేళ కులమతాలకు అతీతంగా అలయ్ ఆడుతూ సంబురాలు జరుపుకొన్నారు. మొహర్రం సందర్భంగా పీర్లకు మొక్కులు తీర్చుకోవడానికి సుదూర ప్రాంతాలలో ఉంటున్న వారు తిరిగి స్వగ్రామానికి చేరుకోవడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది. బుధవారం తెల్లవారుజామున పీర్లచావిడీల వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. పెద్దసంఖ్యలో భక్తులు అలావ్ చుట్టూగా చిందులు తొక్కుతూ అసయ్‌దూలా అంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం పీర్లను ఎత్తుకొని ఆటలాడారు. రాత్రి పీర్లను ఊరిచివరలో ఉన్న బావిలో నిమజ్జనం చేశారు. దీంతో వారం రోజులుగా కొనసాగిన పీర్ల పండుగ బుధవారంతో ముగిసింది. మొహర్రం సందర్భంగా ముస్లింలు షర్బత్‌ను తయారు చేసి భక్తులకు పంచిపెట్టారు. కౌకుంట్ల గ్రామంలో



మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఆ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఇనాయత్ మాట్లాడుతూ.. ఇస్లాం ధర్మ సంస్థాపన కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇమామ్ హుస్సేన్, వారి అనుచరులు చేసిన మహోన్నత త్యాగాలకు ప్రతిక మొహర్రం పండుగని వివరించారు. ఇమామ్ హుస్సేన్ ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో భరతనాట్యం



మహేశ్వరం, జూలై 17 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భరతనాట్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. భరతనాట్యం ప్రదర్శన నిర్వహించిన చిన్నారులకు శివగంగా దేవాలయ చైర్మన్ అల్లె కుమార్ మెమొంటోలతో చిన్నారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎల్. మురళీకృష్ణ, ప్రధాన అర్చకులు వీరేశం పంతులు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే. రామేశ్వర్ రెడ్డి




కుత్బుల్లాపూర్ : ప్రతినిధి హరీష్ జూలై 17, ( నిజం న్యూస్ ) పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ట్రస్మా అధ్యక్షులు కే. రామేశ్వర్ రెడ్డి అన్నారు .మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీలో గల భవ్య సాయి హై స్కూల్ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలే జీవనాధారమన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ట్రస్మా ఉపాధ్యక్షులు బి. ఆంజనేయులు , భవ్య సాయి హై స్కూల్ డైరెక్టర్స్ రాజేందర్ రెడ్డి , ఎం. నర్సింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## గాల్లో దీపాలు.. వలస కార్మికుల బతుకులు

- వలస కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్న ఆర్గానో వీల్లాస్ యాజమాన్యం
- అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టానికి తూట్లు
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

చేవెళ్ల, జూలై 17 (నిజం న్యూస్)రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో నిర్మాణాలు జరుగుతున్న ఆర్గానో వీల్లాస్ లోని వలస కార్మికుల బతుకులు గాల్లో దీపాలుగా ఉన్నాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ పేర్కొన్నారు. బుధవారం ఆ విల్లాస్ కంపెనీలో పనిచేస్తున్న వలస కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ.. చేవెళ్ల మండల పరిధిలోని వివిధ కంపెనీలు, విల్లాస్, వెంచర్ లలో పనిచేస్తున్న వలస కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అతి తక్కువ వేతనాలు ఇస్తూ పది నుంచి పన్నెండు గంటల పాటు వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. అనేక కంపెనీలలో ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించడంలేదని అన్నారు. వీరికి సౌకర్యాలు కల్పించడంతో పాటు ఇతరత్రా నిబంధనలు పాటించడంలో ఈ విల్లాల యాజమాన్యం విఫలమవుతుందని అన్నారు. అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979 ప్రకారం ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వలస కార్మికులకు వసతులు కల్పించడం, వారి పిల్లలకు వారి మాతృ భాషలో చదువులు చెప్పించడం వంటి అంశాలు అమలు చేసేందుకు యాజమాన్యాలే చొరవ తీసుకోవాలన్నారు. బతుకు దెరువు కోసం పొట్ట చేతపట్టుకుని తరలివస్తున్న వలస కార్మికులకు కడగండ్లు మిగులుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం, వసతి రూముల ఏర్పాటు, పిల్లల చదువు, వారి ఆరోగ్యం ఇలా అనేక వసతులు కల్పించాలని అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1979 లో ఉందన్నారు. కానీ ఆ చట్టానికి విరుద్ధంగా అంతారం గ్రామ పరిధిలో నిర్మాణాలు చేపడుతున్న ఆర్గానో విల్లాల యాజమాన్య నిర్వాహకులు వలస కార్మికులకు రేకుల షెడ్డులలో వసతి ఏర్పాటు చేశారని, మహిళలకు బాత్రూంలు, స్నానపు గదులు కూడా ఏర్పాటు చేయడం లేదని మండిపడ్డారు. అదేవిధంగా ఈ ఆర్గానో విల్లాస్ లలో కాంట్రాక్టర్లకు లేబర్ లైసెన్సులు కూడా లేవని అన్నారు. అంతర్రాష్ట్ర వలస కార్మికుల చట్టానికి తూట్లు పొడుస్తున్న యాజమాన్యాలపై కార్మిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు



విరుద్ధంగా ఎలాంటి వారాంతపు సెలవులు ఇవ్వకుండా, నెలకు రెండు క్యాజువల్ లీవ్స్ కూడా ఇవ్వకుండా పనులు చేయించుకుంటునటువంటి ఈ విల్లాస్ యాజమాన్యాలపై కార్మిక శాఖ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# మహాలక్ష్మి ఆలయంలో అఖండ భజన కార్యక్రమం

**- పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



చందుర్తి జులై 17(నిజం న్యూస్):తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో సాధు సజ్జన భజన మండలి కళాకారులచే నిర్వహిస్తున్న అఖండ భజన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా తొలి ఏకాదశి పర్వదినాన సాధు సజ్జన భజన మండలి వారి ఆధ్వర్యంలో అమ్మవారి ఆలయంలో 24 గంటల అఖండ భజన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, దాని వలన వర్షాలు సమృద్ధిగా గురించి పాడిపంటలు చల్లగా ఉండేలా అమ్మవారి దీవిస్తుందని అన్నారు. గత 20 సంవత్సరాలుగా వివిధ హోదాలలో భజన కార్యక్రమానికి హాజరవుతున్న తాను ప్రస్తుతం శాసనసభ్యుని హోదాలో హాజరవ్వడం సంతోషకరంగా ఉందని అన్నారు. అమ్మవారి దయతో కరువు కాటకాలు రాకుండా వర్షాలు సమృద్ధిగా కురవాలని, అలాగే వివిధ కీర్తనలతో అమ్మవారి భజనలు చేస్తున్న కళాకారులకు కృతజ్ఞతలు తెలిపారు...

# త్యాగాలకు, మత సామరస్యానికి ప్రతీకగా మొహర్రం



**- మస్జిద్ కమిటీ అధ్యక్షుడు ఎండి హైదర్ (హాజీ):**

తంగళ్లపల్లి, జూలై 17, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మస్జిద్ కమిటి అధ్యక్షుడు ఎండి హైదర్ (హాజీ) ఆధ్వర్యంలో మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా షర్బత్ పంపిని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా మస్జిద్ కమిటీ సదర్ ఎండి హైదర్ మాట్లాడుతూ త్యాగాలకు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం స్ఫూర్తిని కొనసాగిస్తూ, మానవతా విలువల వృద్ధికి పునరంకితం అవుదామని తెలియ జేశారు. అనంతరం ముస్లిం సోదరులకు నాయకులకు, ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొలానా సైదుర్ రహ్మాన్, ఎండి అబ్దుల్ ఖదీర్, షేక్ అబుబకర్, మొహమ్మద్ సలీమ్, మస్జిద్ ఇమామ్ షేక్ అక్రమ్ రాజా, మొహమ్మద్ గౌస్, మొహమ్మద్ ఖుష్ణవాజ్, మొహమ్మద్ షాహ్నావాజ్, గులామ్ మొహమ్మద్, ఎండి ఇళ్యాస్ రాజా, ఎండి ఉవేస్ రాజా, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకలవ్య జయంతి



బైంసా,జూలై 17 (నిజం చెపుతాం)భైంసా పట్టణంలోని నర్సింహానగర్‌లో ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏకలవ్య నీ జయంతిని పురష్కరించుకొని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పాల్గొని జెండా ఆవిష్కరించి, ఏకలవ్యుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ ఏకలవ్య సోదరులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని, ఇండ్లులేని సోదరులకు కేంద్ర నిధుల ద్వారా ఐదు సంవత్సరాలలో అందరికీ ఇండ్లు అందేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దంపతుల ఆత్మహత్య.. నిందితురాలి అరెస్టు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17, (నిజం చెబుతాం):-పోతంగల్ మండలం హెగ్డోలి గ్రామానికి చెందిన యువ దంపతులు అనిల్ కుమార్, శైలజ ఆత్మహత్యకు కారకురాలైన మృతురాలి పిన్ని కంకోళ్ల లక్ష్మిని బుధవారం అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. యువ దంపతులు సోమవారం రాత్రి నవీపేట్ శివారులో రైలు కింద పడి సూసైడ్ చేసుకున్నారు. అయితే ఆత్మహత్యకు గల కారణాలు వెల్లడిస్తూ ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియోను విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# సమస్యలపై అలసత్వం వద్దు





**- బాసర త్రిబుల్ ఐటీ వీసీకి ఎమ్మెల్యే ఆదేశం**

నిర్మల్ బ్యూరో జూలై 17( నిజం చెబుతాం ప్రతినిధి) బాసర ఆర్జియూకేటీ విద్యాలయంలో విద్యార్థులకు సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు బుధవారం రోజున ఆయన త్రిబుల్ ఐటీ నీ సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రెగ్యులర్ విసి లేకపోవడం శోచనీయమన్నారు గత పది సంవత్సరాల కాలంలో విద్యార్థుల సమస్యలు కొలిక్కి రాకపోవడం తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరమని ఆయన ఆవేదన చెందారు విద్యాలయంలో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఫుడ్ కోర్ట్ తోపాటు విద్యార్థుల ఆటపాటలకు తగిన చర్యలు చేపడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి త్రిబుల్ ఐటీ పట్ల అవగాహన ఉందని ఆయన గతంలో టిపిసిసి అధ్యక్షుని హోదాలో సందర్శించారని ఆయనకు త్రిబుల్ ఐటీ పట్ల చిత్తశుద్ధి ఉందని ఆయన అన్నారు భోజనశాల గదిలో శుభ్రత పాటించాలని త్రిబుల్ ఐటీ సిబ్బందికి సూచించారు ముఖ్యంగా 9000 మంది విద్యార్థులకు వాటర్, ఎలక్ట్రిసిటీ మరియు సివిల్ కు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించవచ్చన్నారు గతంలో జరిగిన వరుస సంఘటనల జరిగిన నేపథ్యంలో మళ్లీ పునరావృతం కాకుండా నిజామాబాద్ కామారెడ్డి నుండి అవగాహన బృందాలను పిలిపించి విద్యార్థులకు మనోధైర్యం నింపేలా చర్యలు చేపడతానని ఆయన అన్నారు రైల్వే స్టేషన్ నుండి త్రిబుల్ ఐటీ ముఖద్వారం వరకు సెంట్రల్ లైట్ ఏర్పాటుకు తగిన చర్యలు చేపడతానని ఆయన అన్నారు ఏది ఏమైనా సమస్యలపట్ల అలసత్వం వహించకూడదని వైస్ ఛాన్సలర్ వెంకటరమణ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సౌజన్య విఆర్ఓ విజయ్, నాయకులు సలాంకి భీమ్రావు,వెంగళరావు, తాడేవారు రమేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పోతన్న, లక్ష్మీనారాయణ, బాసర మాజీ జెడ్పిటిసి వసంత రమేష్, పార్టీ బాసర మండల అధ్యక్షులు కిషోర్ దేశాయ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్నాల సాయినాథ్, మైలాపూర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ చైర్మన్ గా బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బాధ్యతల స్వీకరణ





గండిపేట్, జూలై 17 (నిజం చెపుతాం): కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన వారికి అధిష్టానం గుర్తిస్తుందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. మాసబ్ ట్యాంక్ సంక్షేమ భవన్ లోని తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ తప్పక నెరవేరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, యువనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు, పార్టీ నాయకులకు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి, నిఖిల సంగారెడ్డి, నరేందర్, రామేశ్వరం నరసింహ, అశోక్ యాదవ్, గోపాల్ ముదిరాజ్, అనిత, హరికృష్ణ, గండయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల మానసిక వికాసానికి అంగన్‌వాడీలు దోహదం





చేవెళ్ల, జూలై 17 (నిజం న్యూస్) : చిన్నారులు, గర్భిణులకు మెరుగైన పౌష్టికాహారం అందించడంతో పాటూ చిన్నారుల మానసిక వికాసం, ఆరోగ్యం కోసం అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడుతున్నాయని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని మండలంలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో బుధవారం ఆయన ప్రారంభించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బోధించే విద్య అందించే సేవల గురించి వివరించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండున్నరేండ్లు దాటిన చిన్నారుల పేర్లను అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలన్నారు. ఆంగ్ల విద్యాబోధనతో పాటు రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయన విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమనే సదుద్దేశంతో ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన సొంత డబ్బులు లక్ష ఇరవై వేల రూపాయలతో ఆట పరికరాలు ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్, నాయకులు వెంకటయ్య, చంద్రయ్య, బక్కయ్య, జంగయ్య, రవి, శ్రీనివాస్ మల్లేష్ అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**- సీపీఐ (ఎం) జిల్లా నాయకులు గునీగంటి మోహన్.**



కురవి,నిజంచెపుతాం,జూలై,17రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని సీపీఐ (ఎం) మానుకోట జిల్లా నాయకులు గునీగంటి మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనల వలన అనేకమంది రైతులు రుణమాఫీకి అర్హత కోల్పోతారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాల్లో వివాహములు అయ్యి వేరే వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు.పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతిరాత పహాని నకాల,ఈ పహాని ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతు కుటుంబాల వారసులకు ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని అన్నారు.2024 సంవత్సరం నుంచి కేసీఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా ఉన్న రైతులు ఇంకా ఉన్నారు అని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరి సుధాకర్,జక్కుల లింగయ్య,కాయిత వీరయ్య, బొల్లు వీరన్న,మర్రి వెంకన్న,గునిగంటి వెంకన్న,బరపాటి శ్రీను,శంకర్,లింగన్న,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శ

**- కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి..**



మాడ్గుల జులై 17(నిజం చెపుతాం): మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దం రాములు గౌడ్ అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోని నవీన వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు సూదిని శరత్ రెడ్డి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులతో కలిసి ముద్దం రాములును వైద్యశాలలో పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యం అందించవలసిందిగా కోరారు. వైద్య ఖర్చుల నిమిత్తం సూదిని శరత్ రెడ్డి 5000/ రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయనకు వైద్యశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ దేవయ్య గౌడ్, రేవంత్ మిత్రమండలి నాయకులు జింకల భాస్కర్, చారకొండ మల్లేష్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఘనంగా పీర్ల పండుగ ఉత్సవాలు




మహేశ్వరం, జూలై 17 నిజం, న్యూస్ ప్రతినిధి: బుధవారం మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామంలో మొహరం పీర్ల పండుగ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధి గా టీఆర్ఎస్ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమీర్పేట్ గ్రామంలో అతి పవిత్రమైన పీర్ల పండుగ కుల మతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో మహిమ గళ్ళ పీర్లను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. పీర్ల దయతో ప్రజలు సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి అందరూ అభివృద్ధి చెందాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వక్స్ బోర్డు రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ సమీర్, అమీర్పేట గ్రామ మాజీ పోలీస్ పటేల్ మహమ్మద్ అమీరుద్దీన్ పటేల్, మొహరం ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు మహమ్మద్ జలాలుద్దీన్ పటేల్, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మహేశ్వరం మండలం అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పోతుల నర్సింగ్ పటేల్, మాజీ ఎంపిటిసి కుమారి రాయప్ప, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్తపల్లి దేవారం గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, గ్రామపంచాయతీ వార్డు మాజీ సభ్యులు,గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు .

# దేశాయిపల్లిలో ఘనంగా మొహరం పీర్ల పండుగ



తంగళ్లపల్లి, జూలై 17, (నిజం చెపుతాం) తంగళ్ళపల్లి మండలం దేశాయ్ పల్లె గ్రామంలో మొహరం పీర్ల పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా ముజావర్, మెహబూబ్, సంసూర్, మొహమ్మద్ హమీద్, హనీఫ్, ఇమామ్, ఉస్మాన్, షబ్బీర్, జాఫర్, సలీం తధితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చొల్లేటి మాధవరెడ్డి



వరంగల్ ప్రతినిధి జూలై 17 నిజం న్యూస్వరంగల్ సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన కలకోట్ల స్వామి భాగ్య కుమారుడు క్రాంతి కుమార్ రమాదేవి నూతన వధూవరులను ఉర్సు గుట్ట వద్ద నాని గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల నాయకులు మెట్టుపల్లి రమేష్ బట్ట మేకల ఐలయ్య వల్ల వీరారెడ్డి ప్రభాకర్ రెడ్డి బాల రెడ్డి రవి తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలపై ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పందించాలి



**- అధికారుల సూచనల మేరకు దీక్షల విరమణ.**

గార్ల, జులై 17, నిజం న్యూస్:-గార్ల మండల కేంద్రం లో ఉన్న ముప్పై పడకల ఆసుపత్రి లో వైద్యులు, సిబ్బంది ని నియమించడానికి స్ధానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య తక్షణమే స్పందించి వైద్యులు, సిబ్బంది నియామకానికి దృష్టి సారించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి గాడిపల్లి ప్రమీల డిమాండ్ చేశారు. స్ధానిక సిహెచ్ సి హాస్పిటల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా మండల కమిటీ అధ్వర్యంలో చేపడుతున్న నిరాహార దీక్షలు బుధవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. హాస్పిటల్ కు వస్తున్నారని ఒక్క వైద్యుడు, కొంత మంది సిబ్బంది వారికి ఎలా వైద్యం చేస్తారని ప్రశ్నించారు. రోగులు అత్యవసర వైద్యం నిమిత్తం రాత్రి వేళలలో హాస్పిటల్ కు వస్తే వైద్యులు లేక అనేక మంది చనిపోయిన ఘటన లు ఉన్న జిల్లా కలెక్టర్, వైద్య అధికారులు ఎందుకు స్పందించి వైద్యులను నియమించకపోవడం దారుణం అని ప్రమీల ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు రోజుల పాటు మహిళలు నిరాహార దీక్షలు చేస్తున్న స్ధానిక ఎమ్మెల్యే కనకయ్య దీక్షల వద్దకు వచ్చి కనీసం డిమాండ్ లను తెలుసు కోకపోవడం విడ్డూరంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బదిలీల ప్రక్రియ నడుస్తోందని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టి కి తీసుక వెళ్తామని జిల్లా వైద్య అధికారుల సూచనల మేరకు నిరాహార దీక్షలను విరమిస్తున్నామని బదిలీల అనంతరం సిహెచ్ సిలో వైద్యు,సిబ్బందిని ఏర్పాటు చేయకుంటే దశలవారీగా అందోళన లు చేపడతామని హెచ్చరించారు.ముందుగా సిహెచ్ సి హాస్పిటల్ నుండి ప్రదర్శన, ర్యాలి నిర్వహించారు. ఈ దీక్ష లకు సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సంఘిబావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత,మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, నాయకులు టి.రమా, సిహెచ్. మౌనిక,వి.పద్మ,లక్ష్మీ,సక్కి,బుజ్జి,ఈశ్వరమ్మ, నాగమణి, సుజాత,నీలమ్మ,ఝాన్సీ, కోమల, వాణి, వెంకటరమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిమ్మగడ్డను పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు చల్లా ధర్మ రెడ్డి పసునూరి దయాకర్



వరంగల్ ప్రతినిధి జూలై 17 న్యూస్ న్యూస్ వరంగల్ సంగెం మండలం గుంటూరు పల్లి గ్రామంలోని బి.ఆర్.ఎస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు తండ్రి సుబ్బారావు అకస్మాత్తుగా మరణించగా వారి యువసానికి వెళ్లి పార్థ్య దేహానికి సందర్శించి పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య మాజీ ఎంపీ పసునూరి దయాకర్ సంగెం మండల్ బిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి మాజీ వైఎస్ ఎంపిపి బుక్క మల్లయ్య మున్సిపల్ కార్పొరేటర్లు సుంకరి మనీషా శివకుమార్ గద్దె బాబు కిల్లా వరంగల్ వైస్ చైర్మన్ సోల్తి భూమత మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఫుట్ పాత్ అక్రమిస్తే కేసులు నమోదు: నాంపల్లి ట్రాఫిక్ సీఐ కిరణ్ కుమార్

**- నెంబర్ లేని వాహనాలపై కేసులు నమోదు...**
**- సరైన నెంబర్ లేని వాహనాల కు కరెక్ట్ చేసిన తర్వాత వాహనాలను అప్పగింత..**







.గండిపేట్, జులై 17 (నిజం చెపుతాం): హబీబ్ నగర్, బేగంబజార్, నాంపల్లి ఫుట్ పాత్ ను ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేయడము జరిగిందనీ నాంపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తోగరు కిరణ్ కుమార్ తెలిపారు. నెంబర్ లేకుండా తిరుగుతున్నా వాహనాలపై కూడా ఎఫ్ ఐ ఆర్ లను నమోదు చేయడము జరిగిందని, సరిఅయిన నెంబర్ లేని వాహనాలపై కూడా చర్యలు తీసుకోని, వారికీ కౌన్సిలింగ్ చేసి వాహన నెంబర్ కరెక్ట్ చేసిన తరువాత వారికీ వాహనాలు ఇవ్వడము జరిగిందని తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజూ పై అధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ పీక్ హార్స్లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు, సాయంత్రము 4 గంటల నుంచి 9 వరకు ముఖ్యమైన ట్రాఫిక్ జంక్షన్లో ట్రాఫిక్ ను నియంత్రిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్నం 12. గంటల నుండి మూడు గంటల వరకు ట్రాఫిక్ ఉల్లగణాలపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు.

# వ్యవసాయ సాగు కొరకు వేసుకున్న పైపులైన్లు ధ్వంసం చేసిన టిఆర్ఎస్ నాయక్ కార్యకర్తలు

**- సంబదిత శాఖాధికారులకు పిర్యాదు చేసిన బాదితులు.**
**- దారికోసమే దౌర్జన్యం.**
**- అమ్ముతావా,దారిస్తావా అంటూ బెదిరింపు.**
**- న్యాయం చేయాలని వేడుకుంటున్న రైతు వీరి శెట్టి ఉపేందర్.**





మహబూబాబాద్ బ్యూరో,నిజంచెపుతాం,జూలై, 17:ఉమ్మడి కురవి (సీరోల్)మండలం కొత్తూరు సి గ్రామానికి చెందిన వీరిశెట్టి ఉపేందర్,అను వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమి పంట సాగుకై అదే గ్రామానికి చెందిన పక్కగెట్టు రైతు మద్దెల వెంకన్న అనుమతితో సుమారు ఏడు సంవత్సరాల క్రితం పైప్ లైన్ వేసుకోవడం జరిగింది.ఇన్నేళ్ళ తర్వాత తమ భూమిలో నుండి వెళ్ళనివ్వనంటూ మద్దెల వెంకన్న కుమారుడు నరేష్,జలగం వెంకన్నలు(మద్దెల వెంకన్న అల్లుడు) జేసీబీ సహాయంతో పైప్ లైన్ ను ధ్వంసం చేశారని బాదిత రైతు ఉపేందర్ తెలిపారు.గత సంవత్సరం క్రితం ఇదే విషయమై సీరోల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా వారు విచారించి ఇరువురుని సమన్వయం చేసి పైప్లైన్ ను పునరుద్ధరణకు మద్దెల వెంకన్న కుమారుడు నరేష్,జలగం వెంకన్నలు అంగీకరించారని తెలిపారు.ఇన్నాళ్లు మౌనంగా ఉండి ఇప్పుడు గత నెల రోజుల నుండి తన భూమిని అమ్మాలని అమెరికాలో ఉంటున్న మద్దెల సురేష్ తండ్రి మద్దెల వెంకన్న వారిపై ఒత్తిడి చేయడంతో దానికి వారు నిరాకరించడంతో,వారు లేని సమయంలో అమెరికాలో ఉంటున్న మద్దెల సురేష్ ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా పైప్లైన్ ను ధ్వంసం చేసి,తనపై కక్ష్యపూర్వకంగా మద్దెల నరేశ్ (విపిఎస్ ధర్మారం ),జలగం వెంకన్నలు వారి నాన్నగారైన వీరిశెట్టి వెంకటయ్య సుగుణమ్మ పై దాడికి ప్రయత్నించారని బాధితుడు ఉపేందర్ వాపోయాడు.ఘటనపై రాష్ట్ర డిజిపి,జిల్లా కలెక్టర్,ఆర్డీవో లతో పాటు సంబదిత శాఖాధికారులకు పిర్యాదు చేశామని బాదితుడు ఉపేందర్ తెలిపారు.గ్రామాలలో ఇలాంటి విధ్వంసాలకు తావివ్వకుండా సంబంధిత అధికారులు దీనిపై స్పందించి తక్షణమే తమకు న్యాయం చేయాలని బాదితులు ఉపేందర్ వేడుకున్నాడు.

# కామ్రేడ్ పెరమండ్ల జగన్నాథం ఆశయ సాధనకై ఉద్యమించండి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లం అశోక్.**



తొర్రూర్ జులై 17(నిజం న్యూస్)కామ్రేడ్ పెరమండ్ల జగన్నాథం ఆశయ సాధనకై ఉద్యమించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. బుధవారం తొర్రూర్ మండలం గుర్తూరు గ్రామంలో మానుకోట సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పెరమాండ్ల జగన్నాథం 43వ వర్ధంతి నీ సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వారి స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఈ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లం అశోక్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా మానుకోట తాలూకాలో సిపిఎం పార్టీ ఉద్యమం నిర్మాణంలో కీలకపాత్ర వహించిన నేత కామ్రేడ్ పెరమండ్ల జగన్నాధం అని వారు అన్నారు. ఆ రోజుల్లో భూస్వాములకు వ్యతిరేకంగా జీతగాండ్లను సమీకరించి వాళ్ళ హక్కుల కల్పించాలని పాలేరుల సంఘం పెట్టివారి సమస్యల పరిష్కారం కోసం పోరాడిన నాయకుడు జగన్నాధం. ఆర్మీ నుండి వచ్చి పేద మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ఇబ్బందులు చూసి చెలించిపోయి, పేదల సమస్యలకు పరిష్కారం కమ్యూనిజమే మార్గం అని, పేదలను ,వృత్తిదారులను సమీకరించి సమస్యలపై పోరాడడంలో ముందు ఉండేవాడని వారు ఈ సందర్భంగా అన్నారు. కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గీత కార్మికులందరినీ ఐక్యం చేసి గ్రామ సొసైటీలు ఏర్పాటు చేసి వాటి ద్వారా రుణాలు ఇవ్వాలని, హక్కులు కల్పించాలని పోరాటం చేసి కల్లుగీత కార్మికుల హక్కులను సాధించిన నాయకుడు జగన్నాధం అని వారు కొనియాడారు. పేద బలహీన వర్గాల ప్రజలను అందరిని ఐక్యం చేసి భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నడపడంలో అగ్ర గన్యుడు. ఇది చూసిన మన ఆగడాలు ఈ నడవవాని గమనించిన గ్రామ భూస్వాములు, కాంగ్రెస్, రాడికల్స్ గుండాలు పెరమాండ్ల జగన్నాథం ను1981 జులై 17న అర్ధరాత్రి అతికిరాతకంగా హత్య చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్నాథం మరణించిన ఎల్లపుడూ వారి ఆశయ సాధనకు సిపిఎం పార్టీ ముందుంటుందని, వారి ఆశయాలను ముందుకు తీసుకుపోతామని వారి సందర్భంగా గుర్తుకు చేశారు. మండలంలో జగన్నాథం ఉన్నప్పటి రోజులు మళ్లీ రావాలని అన్ని గ్రామాలలో ఎర్రజెండాలు రెపరెపలాడాలని దానికి యువత కంకణబద్ధులై చైతన్యంతో పోరాటాలకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఎర్ర జెండా వారసులు అభిమానులు అందరూ మళ్లీ పునరాలోచించి కమ్యూనిస్టు పార్టీలోకి రావాలని వారు ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకుబ్, నెల్లికుదురు మండల కార్యదర్శి పెరమాండ్ల తిలక్ బాబు, గ్రామ కార్యదర్శి గుద్దేటి సాయి మల్లు, మార్గ సాంబయ్య, బోర స్వామి, జితేందర్, ఉమ గాని యాకయ్య బొల్లం మమత, మార్క సుధాకర్, సోమయ్య, సత్యం ,శీను, తిమ్మిడి రవి, కొత్త వెంకటరెడ్డి, ధరావత్ యాకన్న,సారయ్య, రజనీకాంత్, వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు, లెనిన్ బాబు, స్నేహలత, సరోజన తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పోతే పార్టీ పోదు...

**- గూడెం పోయినా గుండె ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదు..**
**- పార్టీ మీకు అండగా ఉంటుంది**
**- మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**





పటాన్ చెరు జులై 17(నిజం చెపుతాం)ఎమ్మెల్యే గూడెం పార్టీ మారినంత మాత్రానా పార్టీ బలహీనమవ్వదని బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సిద్దిపేట ఎమ్మెల్యే,మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు.బుధవారం రామచంద్రపురం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీకి కష్టాలు వస్తాయి,పోతాయి మీరు ధైర్యంగా ఉండండి.మీ బాధ్యత నేను తీసుకుంటా.మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటా అని అన్నారు.ఎమ్మెల్యే పోతే పార్టీ పోదు.పటాన్ చెరులో మంచి కార్యకర్తలు ఉన్నారు.ఇక్కడ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ ఎగిరేది గులాబి జెండానే. మీరందరూ కష్టపడితేనే మహిపాల్ రెడ్డి గెలిచారు. పటాన్చెరుకు ఏం కావాలంటే అది ఇచ్చాం. రోడ్లు, తాగునీళ్లు, స్టేడియం వంటి ఎన్నో అందించాం. నిధుల వరద పారించాం. గూడెం పోయినా గుండె ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేవరకు నిద్రపోం. మహిపాల్ రెడ్డికి మూడుసార్లు టికెట్లిచ్చి గెలిపిస్తే పార్టీ మారడానికి మనసెలా వచ్చింది? ఇది న్యాయమా? నీకిది తగునా? 2014 లో వైసీపీ నీకు టికెట్ ఇవ్వకపోతే తల్లిలా దగ్గరికి తీసుకుని నీకు టికెట్ ఇచ్చింది పార్టీ. కార్యకర్తలకు ధైర్యం చెప్పుదాం అని వచ్చిన నాకే మీరు వేలాది మందిగా తరలివచ్చి ధైర్యం చెప్పారు. పార్టీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసుకుందాం. మళ్లీ గులాబీ జెండా ఎగిరేవరకు కష్టపడి పనిచేద్దాం అన్నారు అదేవిధంగా మీరు ధైర్యంగా ఉండండి, స్థానిక సంస్థల ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలు, ఏ ఎన్నికలు వచ్చినా కష్టపడి పనిచేసి గెలుద్దాం" అని తెలిపారు. ఈ విషయాన్ని ప్రస్తావించారు. సుప్రీంకోర్టు లో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై పోరాడతామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు మాజీలు అయ్యేవరకు మేం నిద్రపోము అని చాలెంజ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నిక వస్తుంది అని ధీమాగా చెప్పారు. త్వరలో మండల కేంద్రాలలో కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాల్సిందే

**- అర్ధరాత్రి పూట రోడ్డుపై నిరుద్యోగులు నిరసనలు ప్రభుత్వ పనులకు బిల్లులు - చెల్లించాలంటే బీ.ఆర్ టాక్స్ వసూలు అక్రమ ఇసుక రవాణా వరంగా మారింది**
**కాంగ్రెస్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం.**
**- బీ.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 17(నిజం చెపుతాం)రాష్ట్రంలోనే అన్ని ప్రభుత్వ శాఖల విభాగంలో కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యం అయ్యాయని,గత అయిదు దశాబ్దాల నుండి రాజకీయాల్లో ఉన్నానని, అధికారం చేపట్టిన ఆరు నెలలలోనే ఇంత ప్రజావ్యతిరేక ప్రభుత్వాన్ని నేను ఎన్నడూ చూడలేదని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డితో కలిసి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర రైతులకు ఏక మొత్తంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని రైతులందరికీ వర్తింప చేయాలని,రుణమాఫీకి ఏది ప్రమాణికమో ప్రభుత్వం గందరగోళంలో పడిందని బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు 2018 సంవత్సరం నుండి రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు రైతులను మోసగించడమే అని అన్నారు. దీనికంటే ముందు రైతులు అప్పులు తీసుకున్న రైతులు వారు రైతులు కారాని ప్రశ్నించారు. రుణమాఫీని తప్పించుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, తెల్ల కార్డు పేరిట రుణమాఫీని చేయడంలో రైతులను దగా చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలోని 100% రైతులకు రుణమాఫీ చేయాల్సిందే అని ఆయన డిమాండ్ చేశారు. ప్రత్యక్ష పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం చూస్తుంటే ప్రజలు అసహ్యంచుకుంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇతర పార్టీలను నాయకులను మార్చుకుంటే రాళ్లతో కొట్టమన్న సీఎం రేవంత్ రెడ్డి మాటలను రికార్డులను వినిపించారు. ఇప్పుడు ప్రత్యక్ష పార్టీ నాయకులను ఇళ్ళల్లోకి వెళ్లి చేర్చుకుంటున్న రేవంత్ రెడ్డిని రాళ్లతో కొట్టాలా,మారిన నాయకులను కొట్టాల అని విమర్శించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పాలన ముగిసిన ఆరు నెలలు గడిచిన స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ వెళ్లలేకపోతుందని అన్నారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేకపోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రియల్ ఎస్టేట్ రంగం కుదేలు అయిందని దీనికి తోడు భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని ఆలోచన చేస్తుందని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఎకరం కోటి రూపాయలు అమ్మే భూములు 50 లక్షలకు అడిగే వారు లేరని అన్నారు.విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి రావడంలేదని, సగానికి మంత్రులు పైగా అవినీతికి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని క్రైమ్ రేటు పెరిగిందని ప్రభుత్వ గణంకాలు తెలుపుతున్నాయని అన్నారు. ఇసుక అక్రమ రవాణాను ప్రభుత్వ పెద్దలకు వరంగా మారిందని ఆరోపించారు. హామీలు మహాలక్ష్మి,సగం ధరకే గ్యాస్,నిరుద్యోగ భృతి,ఆసరా పెంపు,రైతు బీమా ఊసే లేదని అన్నారు. నిరుద్యోగులకు మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ దేవుడెరుగు కనీసం డిఎస్సి వాయిదా వేయాలని నిరుద్యోగులు విద్యార్థులు అర్ధరాత్రి రోడ్లపై ధర్నా చేస్తున్నారని నిరుద్యోగులపై నిరంకుశంగా కేసులు పెట్టి లాటి చార్జీలు, నిర్బంధాలు చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే చెల్లిందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ హామీల సాధనకు మరో ప్రజా పోరాటానికి ప్రత్యక్ష కార్యాచరణకు వెనుకాడేది లేదని అన్నారు.బైషరతుగా రైతులందరికీ రుణమాఫీని వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా రైతు సమన్వయ చైర్మన్ కొలుపుల అమరేందర్, మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,కల్లూరి రామచంద్రారెడ్డి, సుధాగాని శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కిరణ్ కుమార్,కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు జనగాం పాండు,అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎట్టా బోయిన గోపాల్, తాడేం రాజశేఖర్, తాండూరు బిక్షపతి,కంచి మల్లయ్య,కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్మల్ లో అర్ధరాత్రి దొంగల బీభత్సం... మూడు ఇళ్లలో చోరీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా వెల్మల్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి దొంగలు మూడు ఇళ్లలో చోరీకి పాల్పడి బీభత్సవం సృష్టించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 20 తులాల బంగారం, 18 తులాల వెండి, 11 లక్షల నగదు అపహరించినట్లు బాధిత కుటుంబాలు తెలిపారు. చోరీ ఆనవాళ్లు తెలియకుండా ఇండ్లలో కారంపొడి చల్లి ఆధారాలు దొరకకుండా ప్రయత్నించిన వైనం. నందిపేట్ పోలీసులు క్లూస్ టీం, సీసీ కెమెరాలతో ఆధారాల కోసం చర్యలు చేపట్టారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ఆలయలలో ప్రత్యేక పూజలు



ఉర్కొండ:జులై 17 నిజం చెబుదాం తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల దేవాలయాలలో ప్రజలు ఉపవాస దీక్షలతో ప్రత్యేక పూజలు నిర్వహించి భగవంతుని దర్శించుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేరుగాంచిన ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవస్థానం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిలకటలాడుతా దర్శనమిచ్చాయి. ఉదయం గ్రామ అర్చకుల ఇంటి నుండి స్వామివారి ప్రతిమను పల్లకిలో గ్రామ ప్రజలు, భక్తుల భజన పాటలతో గ్రామ పురావిధుల వెంబడి నుండి దేవాలయనికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు భగవంతుని దర్శన%శీ% కల్పించారు. అనంతరం ఆలయంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పాలక మండలి సభ్యులు, దేవాలయ అధికారులు గ్రామ ప్రజలు, భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోడుప్పల్ నూతన మేయర్ డిప్యూటీ మేయర్ లకు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 17, ( నిజం న్యూస్) బుధవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్ గా పదవీ భాధ్యతలు చేపట్టిన తోటకూర అజయ్ కు డిప్యూటీ మేయర్ గా పదవీ భాధ్యతలు చేపట్టిన స్రవంతి కిషోర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అనంతరం రెండో డివిజన్లో జరిగిన హరితహారం లో మేయర్ డిప్యూటీ మేయర్ మున్సిపల్ కమిషనర్ తో కలిసి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ డివిజన్ల కార్పొరేటర్లు చందర్ గౌడ్ ,సీసా వెంకటేష్ గౌడ్ భూక్యా సుమన్ కిరణ్ కుమార్ రెడ్డి కొత్త దుర్గమ్మ,కొత్త లక్ష్మి రవి గౌడ్ , దానగళ్ల యాదగిరి కో -ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్



కల్వకుర్తి కడ్తాల్ జులై 17 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కడ్తాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాల ప్రారంభ మహోత్సవ కార్యక్రమం ప్రారంభ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖమంత్రి దుద్దిల శ్రీధర్ బాబు, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి కి కల్వకుర్తి అసెంబ్లీ సోషల్ మీడియా ఇన్చార్జ్ అజీమ్ స్వాగతం పలికారు.

## విఠలేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాందేవాడ లో బుధవారం అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ తొలి ఏకాదశి సందర్భంగా విఠలేశ్వర మందిరం, బ్రహ్మపురి లోని విఠలేశ్వర మందిరాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో తులతూగాలని ఆ భగవంతుని కోరుకున్నట్లు తెలియజేశారు.

## ఇది ప్రజాస్వామ్యమా లేక కాంగ్రెస్ దౌజన్యమా

**- మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.**
**- కడ్తాల్ బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామీక చర్య.**
**- నిరంకుశ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**



కల్వకుర్తి కడ్తాల్ జులై 17 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):-కడ్తాల్ మండల కేంద్రం లోని (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం గురుకుల పాఠశాల భవనం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్న పలువురు కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ప్రజాప్రతినిధులను అడ్డుకుంటారని భయంతోటీ, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సజావుగా సాగనీవారనే నెపంతో(సాకుతో) బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సిగ్గుచేటని, ఇది ప్రజాస్వామ్యమా, లేక కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యమా.గత ప్రభుత్వంలోనే పాఠశాల భవనం పూర్తయినప్పటికీ ఇప్పటి వరకు 250 మంది విద్యార్థులు తరగతులు జరగనివ్వకుండా, పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ ప్రారంభోత్సవం పేరుతో నెలలకు నెలలు కాలయాపన చేసి పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం,ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బడుగు,బలహీన వర్గాలు,పేద విద్యార్థులు చదివేటటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలలను బ ల ళ్ళో ే ఎ త ✓ ం చేయాలని,సరైనావసతులుకల్పించలాని,ఉపాధ్యాయులనియ మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ప్రభుత్వాన్ని ప్రశ్నించే ప్రజా గొంతుకలను నొక్కాలని చూస్తే సహించబోమని,ఇలాఅరెస్ట్ చేయడం సిగ్గుచేటని,అరెస్టు చేసి జైలులో ఉంచడం వల్ల నిజాలను అణిచివేయలేరని,ఇలా భయభ్రాంతులకు గురి చేస్తే ఈ ప్రజాస్వామిక రాజ్యంలో ఎవరు భయపడరని తెలిపారు.ఈరోజు కడ్తాల్ లో పోలీస్ స్టేషన్ ఉండగా తలకొండ పల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడంలో మతలబు ఏంటని? ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా లేక కాంగ్రెస్ ప్రభుత్వ రాక్షసత్వ నిరంకుశ పాలనలో ఉన్నామా అనే విధంగా నాయకుల స్వేచ్ఛను హరించి ముందస్తు అరెస్టులను చేయడం వెనక కాంగ్రెస్ నాయకులు ,కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క విఫలత్వం కనిపిస్తుందని.కల్వకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని లేనియెడల పరిణామాలు తీర్వంగా ఉంటాయని హెచ్చరించిన బి.ఆర్.ఎస్ నాయకులు ఇలా అరెస్టు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియకుండా చేయలేరని, బిఆర్ఎస్ నాయకులు ప్రజల మధ్య ఉండి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను , కాంగ్రెస్.నాయకులమాయమాటలను ఎప్పటికప్పుడు ఎండగడతామని హెచ్చరించారు.

## సీజనల్ వ్యాధుల నివారణ కు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నామన్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 17,( నిజం న్యూస్ )సీజనల్ వ్యాధుల నివారించేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పేర్కొన్నారు. ఈ మేరకు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఉప్పల్ సర్కిల్ పరిధిలోని , హబ్సిగూడ, డివిజన్ లోని గాంధీ గిరిజన బస్తీలో మున్సిపల్ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ చేతన మాట్లాడుతూ పరిసరాలలో దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, దోమకాటుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తా చెదారం, పూల కుండీలు, కొబ్బరి చిప్పలు, ఇతర వస్తువులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఇ చందన, ఎంటమాలజీ ఎఇ నరేష్ రెడ్డి, బిజెపి ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ బానోత్ రమేశ్ నాయక్, కొండేరు స్రవంతి, స్థానికులుమహిళా సమాఖ్య అధ్యక్షురాలు బానోత్ ఉమా, టీ పీక్లి, లక్ష్మి, ఆర్ పి సరిత, స్వాతి, శానిటరీ జవాన్లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిర్జాదిగూడ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 17, ( నిజం న్యూస్ )పర్వతాపూర్ పీర్జాదిగూడలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస కళ్యాణం మహోత్సవమునకు హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్. అందరికీ తొలిఏకాదశి శుభాకాంక్షలు. ఇది నా గెలుపు కాదు. మల్కాజగిరి ప్రజల గెలుపు. నా గురించి ఎన్నో సంవత్సరాలుగా వారికి తెలుసు. అందుకే నా ప్రయత్నం ఎక్కువ లేకపోయినా నన్ను గెలిపించారు. ఇక్కడి స్థానికులే వారి భూమిని కాపాడుకుని వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించుకుంటున్నారు. నేను అన్ని విధాలా వారికి తోడుగా ఉంటానని హామీ ఇస్తున్నాను. నేను ఎన్నికలలో ఈ పీర్జాదిగూడ మున్సిపాలిటీని కలవలేదు. కానీ నన్ను ఆత్మీయునిగా భావించి, వారే నన్ను గెలిపించారు. ప్రధాని మోదీ కూడా ఎప్పుడూ తాను ప్రజలకు నాయకుడిని కాదు. సేవకుడినని చెప్తుంటారు. అలాగే నేను కూడా మీకు సేవకునిగా, పిలిస్తే పలికే నాయకునిగా ఉంటానని హామీ ఇస్తున్నాను. పార్టీలు, నాయకులు మారినా వ్యవస్థలు మారవు. కానీ ఎప్పుడో కాస్త డబ్బు కూడబెట్టుకుని కట్టుకున్న ఇళ్లను కూలదోయడం అమానుషం. దీనిపై తప్పకుండా పోరాటం చేస్తాను. భారతదేశంలో 140 కోట్ల మంది ప్రజలు కలిసికట్టుగా, ప్రశాంతంగా ఉందని చెప్పవచ్చు. మన సాంప్రదాయాలు, సంస్కృతే దానికి కారణం.భారతీయులలోని ఆధ్యాత్మిక చింతనే ఈ ఐకమత్యానికి కారణం. గతంలో పెద్ద కుటుంబాలు కూడా పదిమంది పిల్లలతో హాయిగా ఉండేవారు. ఇప్పుడు ఒకరిద్దరు పిల్లలు ఉన్నా కూడా వారికి ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయపడుతున్నారు. అందుకే భారతదేశంలో ఏ గ్రామానికి వెళ్లినా గుడి ఉంటుంది. మన సంప్రదాయాన్ని మరచిపోరు. ప్రభుత్వం అంటే ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు అందించడమే కాదు, ప్రజల నమ్మకాల్ని నిలబెట్టాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉంది. అందుకే కాశీ దేవాలయం, అయోధ్య దేవాలయాలను అద్భుతరీతిలో నిర్మించి, జాతికి అంకితం చేశారు ప్రధాని మోదీ. ఆయన మార్గంలో మేము కూడా ఇక్కడ ప్రజలకు ఎప్పుడైనా అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కారంలో తోడుంటానని హామీ ఇస్తున్నాను.

## తమిళనాడు లోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త

**- నాగర్ కర్నూల్ నుంచి ప్రత్యేక బస్సు ఏర్పాటు.**
**- రిజర్వేషన్ కౌంటర్లో సీట్లను బుక్ చేసుకోండి నాగర్ కర్నూల్ డిపో మేనేజర్ దేవరాజు సూచించారు.**



నాగర్ కర్నూల్ డిపో జూలై 17 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-తమిళనాడు లోని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు జూలై నెల శివ దర్శనార్థనమై పౌర్ణమి సందర్భంగా జూలై 21న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణ కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడపాలని టీ.జి.ఎస్.ఆర్.టి.సి నాగర్ కర్నూల్ డిపో నుండి నడపాలని నిర్ణయించింది.ఈ బస్సు జూలై 19-07-2024న రాత్రి 9:00 గంటలకు నాగర్ కర్నూలు బస్టాండ్ నుండి బయలుదేరి 20.07.2024 న ఉదయానికి కాణిపాకం చేరుకుంటుంది. కాణిపాకం దర్శనానంతరం అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం వేలూరు గోల్డెన్ టెంపుల్ కు చేరుకొని దర్శనం అనంతరము రాత్రికి అరుణాచలం చేరుకుంటుంది.అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ మరియు దర్శనానంతరం తర్వాత 21.07.2024 న సాయంత్రం 04.00 గంటలకు తిరుగు ప్రయాణం బయలుదేరి జూలై 22న తేదీ ఉదయం 06.00 గంటలకు నాగర్ కర్నూల్ చేరుకుంటాము.అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలాగా టీఎస్ఆర్టీసీ అందిస్తోంది. ఈ టూరు ప్యాకేజీ ధరలను ఒక్కొక్కరికి పెద్దలకు రూ.3600.00 గా పిల్లలకు రూ.2400 గా సంస్థ నిర్ణయించింది అన్ని సెస్ చార్జీలు బోర్డర్ టాక్స్ లు మరియు టోల్ టాక్స్ లు కలుపుకొని టూర్ ప్యాకేజీగా అందిస్తుంది.పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిర ప్రదక్షిణ కు భక్తుల రద్దీ దృష్ట్యా నాగర్ కర్నూల్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసింది.ఈ సదుపాయాన్ని అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులు వినియోగించుకొనగలరు.ఈ టూర్ ప్యాకేజీని ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చును.నాగర్ కర్నూల్ బస్టాండ్ లో రిజర్వేషన్ కౌంటర్లలో ఓ.పి.ఆర్.ఎస్ నెంబర్ 98892 బుక్ చేసుకోవచ్చు. ఈ టూర్ ప్యాకేజీకి సంబందించిన పూర్తి సమాచారం కోసం ఫోన్ నంబర్లను9959226288,7382827638,8309214790. సంప్రదించగలరని డిపో మేనేజర్ దేవరాజు సూచించారు.

## ఆపదలో అండగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 17, (నిజం చెపుతాం )ఎంత తిరిగినా పనైతలేదు, అని వచ్చే అమ్మలకు... అన్న గీ కష్టం వచ్చింది సాయం చేయమని కోరుతున్న సోదరులకు... పెన్షన్ అందకనో, ఇంకేదైనా సర్కార్ సాయం కావాలని వచ్చే అవ్వా-తాతలకు అండగా ఉండే ప్రయత్నం చేస్తున్నా. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ సహాయం చేసేందుకు కృషి చేస్తూనే ఉంటా. సీఎం రేవంతన్న సహకారంతో... ప్రజా పాలనలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటమే నా కర్తవ్యంగా ముందకు సాగుతున్నానని ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు,

## టి యు ఎఫ్,,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా గరిక సుధాకర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 17,( నిజం న్యూస్)తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టి యు ఎఫ్ లో మేడ్చల్ జిల్లా కన్వీనర్ గా, గరిక సుధాకర్ ను టి యు ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సీమ శ్రీనివాసరావు, టి జె సి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా నియామక పత్రాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాస్కర్ రావు, అనంతలక్ష్మి, తాదూరి జగన్ కుమార్, దొమ్మటి కిరణ్, యాదిరెడ్డి, కొండ స్వామి, నరేందర్ గౌడ్, కీర్తి శ్రీనివాస్, ఎరువ అశోక్ ఉద్యమకారులు పాల్గొన్నారు,

## కొత్తూర్ నూతన ఎస్.ఐ బలరాం నాయక్ ని కలిసిన - విజయ్ రాథోడ్



అమనగల్ జులై 17 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కొత్తూర్ మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ ని కాంగ్రెస్ నాయకుడు కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ బుధవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై బలరాం నాయక్ ని శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి,రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు కొల్లు బాలరాజు కురుమ జన్మదిన వేడుకలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 17,( నిజం న్యూస్)భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కొల్లు బాలరాజు కురుమ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి, వారి నివాసం దగ్గర ఏర్పాటు చేసిన జన్మదిన కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు మిత్రులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు కొల్లు బాలరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానం చేశారు, అనంతరము కొల్లు బాలరాజు జన్మదినమును పురస్కరించుకొని ఉప్పల్లో గల శ్రీ అభిసాయి దత్త అనాధాశ్రమంలో పిల్లలకు, పాఠశాల యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నిత్యావసర వస్తువులు బియ్యము , అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కొల్లు బాల్ రాజ్ మాట్లాడుతూ జన్మదిన వేడుకలు అభి సాయి దత్త చిన్నారుల నడుమ జరుపుకోవడం ఎంతగానో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. అలాగే పిల్లలు మంచి చదువు చదివి దేశ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలన్నారు, భావితరాలకు బాట వేయాలని పిల్లల ఉద్దేశించి మాట్లాడారు,

## వ్యవసాయానికి అన్ని రకాల లోన్ తీసుకున్న వారికి రుణమాఫీ చేయాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ ఇస్తున్న సందర్భంగా వ్యవసాయదారులు వ్యవసాయం కొరకు బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న లోనుకు కూడా రుణమాఫీ అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు ఏ. విఠల్ గౌడ్, బి రఘురాం, రంజిత్, గంగాధర్ పాల్గొన్నారు.